జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 15 సంచిక 179 విశాఖపట్నం | మంగళవారం 28 ఫిబ్రవరి 2023 | 8 పేజీలు | వెల : 5.00



MAM (మెంబర్‌షిప్ అడ్వకేట్స్ మీడియా)
సహకారంతో బహుజన
రాజ్యాధికారం సాధిద్దాం
శివ భాగ్య రావు బహుజన IRS-VRS
నేషనల్ కన్వీనర్
ఫూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి


## 'కమలం' ఆకారంలో ఎయిర్ పోర్ట్ బిల్డింగ్.. ప్రారంభించిన మోదీ!

- కర్ణాటకలోని శివమొగ్గలో అత్యాధునిక వసతులతో విమానాశ్రయం నిర్మాణం
- అందంగా, అద్భుతంగా ఉందన్న ప్రధాని
- కార్యక్రమానికి హాజరైన యడియూరప్ప..

**80వ పుట్టిన రోజు శుభాకాంక్షలు చెప్పిన మోదీ**

**శివమొగ్గ** కర్ణాటకలోని శివమొగ్గ లో అత్యాధునిక వసతులతో నిర్మించిన విమానాశ్రయాన్ని ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం ప్రారంభించారు. దీని ద్వారా కర్ణాటక రాష్ట్రానికి విమాన కనెక్టివిటీ మరింతగా పెరుగుతుందని ప్రధాని పేర్కొన్నారు.



రూ.450 కోట్లతో కట్టిన ఈ ఎయిర్ పోర్టును ఆకాశం నుంచి చూస్తే కమలం ఆకారంలో కనిపిస్తుంది. కర్ణాటకలో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఏడాది ఆ రాష్ట్రంలో మోదీ పర్యటించడం ఇది ఐదో సారి. ఎయిర్ పోర్టును ప్రారంభించిన తర్వాత లోపల కొద్దిసేపు ప్రధాని కలియతిరిగారు. ఎయిర్ పోర్టు అందంగా, అద్భుతంగా ఉందని చెప్పారు. కర్ణాటక సంప్రదాయం, సాంకేతికతల కలయిక కనిపిస్తోందని ప్రశంసించారు.కార్యక్రమానికి హాజరైన బీజేపీ నేత, బీఎస్ యడియూరప్పతో కాసేపు మోదీ మాట్లాడారు. ఈరోజు 80వ పుట్టిన రోజు జరుపుకుంటున్న యడియూరప్పకు శుభాకాంక్షలు తెలియజేశారు.కర్ణాటకలో మల్నాడ్ జిల్లాలుగా పిలిచే శివమొగ్గ, చిక్కమగళూరు, హాసన్ జిల్లాలకు కొత్త ఎయిర్ పోర్టుతో ఎక్కువగా లబ్ధి కలగనుంది. ఈ ప్రాంతంలో పర్యాటక రంగం అభివృద్ధికి ఇది ఊతమిస్తుందని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. ఈ 'గ్రీన్‌ఫీల్డ్ డొమెస్టిక్ ఎయిర్‌పోర్ట్'ను కేంద్ర ప్రభుత్వం ఉడాన్ పథకంలో భాగంగా నిర్మించింది. గంటకు 300 మంది ప్రయాణికులకు వసతి ఇవ్వగల సామర్థం దీని సొంతం.ప్రధాని మోదీ తన కర్ణాటక పర్యటనలో భాగంగా మరికొన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. శికారిపుర – రాణేబెన్నూరు కొత్త రైల్వే లైన్, కోటేగంగూరు రైల్వే కోచింగ్ డిపో ప్రాజెక్టులకు పునాదిరాయి వేశారు. శివమొగ్గ – శికారిపుర – రాణేబెన్నూరు కొత్త రైల్వే లైన్‌ను కేంద్రం రూ. 990 కోట్ల వ్యయంతో నిర్మిస్తోంది.

## నేడు తెనాలిలో జగన్ పర్యటన..

### వైఎస్సార్ రైతు భరోసా నగదు పంపిణీ


అమరావతి: గుంటూరు జిల్లాలోని తెనాలిలో సిఎం జగన్ మంగళవారం పర్యటించనున్నారు. ఈ సందర్భంగా నాలుగో ఏడాది మూడో విడతలో భాగంగా వైఎస్సార్ రైతు భరోసా–పీఎం కిసాన్, ఇటీవల పంటలు నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ పంపిణీ చేయనున్నారు.




**సిఎం పర్యటన వివరాలు**

సిఎం జగన్ మంగళవారం ఉదయం 9.50 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి బయలుదేరి.. 10.15 గంటలకు తెనాలి చేరుకుంటారు. ఉదయం 10.35 గంటలకు స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ ప్రాంగణంలోని బహిరంగ సభా వేదికకు చేరుకుంటారు. నాలుగో ఏడాది మూడో విడత వైఎస్సార్ రైతు భరోసా –పీఎం కిసాన్, ఇటీవల పంటలు నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ పంపిణీ కార్యక్రమంలో బటన్ నొక్కి రైతుల ఖాతాల్లో జమ చేస్తారు. అనంతరం 12.45 గంటలకు అక్కడి నుంచి బయలుదేరి 1.10 గంటలకు తాడేపల్లి నివాసానికి చేరుకుంటారు.

## గుజరాత్‌ను వణికించిన రెండు స్వల్ప భూకంపాలు.. వారంలో ఐదోసారి..!



గుజరాత్ : రాష్ట్రాన్ని స్వల్ప భూకంపాలు భయాందోళనకు గురిచేస్తున్నాయి. ఆదివారం మధ్యాహ్నం 3:21 గంటల ప్రాంతంలో 4.3 తీవ్రతతో రాజ్‌కోట్ ప్రాంతంలో భూకంపం సంభవించిన విషయం తెలిసిందే. రాజ్‌కోట్‌కు ఉత్తర వాయువ్యంగా 270 కిలోమీటర్ల దూరంలో, భూమికి పది కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. కాగా, ఆ రాష్ట్రాన్ని సోమవారం ఉదయం మరో రెండు భూకంపాలు వణికించాయి.కచ్ , అమ్రేలి ప్రాంతాల్లో సోమవారం ఉదయం భూ ప్రకంపనలు వచ్చాయి. భూకంపం తీవ్రత రిక్టరు స్కేలుపై 3.8, 3.3 గా నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. కచ్ జిల్లాలో ఉదయం 10.49 గంటల ప్రాంతంలో 3.8 తీవ్రతతో భూ ప్రకంపనలు సంభవించాయి. లఖ్‌పట్ టౌన్‌కు 62 కిలోమీటర్ల దూరంలో, 15 కిలోమీటర్ల లోతులో భూకంపం కేంద్రాన్ని గుర్తించారు. రెండోది అమ్రేలి జిల్లాలో ఈ తెల్లవారుజామున 1:42 గంటల ప్రాంతంలో భూమి స్వల్పంగా కంపించింది. మిటియాల గ్రామ సమీపంలో 7.1 కిలోమీటర్ల లోతులో భూకంపం కేంద్రం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఈ భూకంపం ధాటికి ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగలేదని అధికారులు వెల్లడించారు.

## మార్చి 22నుంచి విశాఖలోనే జగన్ మకాం..



అమరావతి/విశాఖ, : సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఏదైనా అనుకున్నారంటే దానిని సాధించేంత వరకూ విశ్రమించరన్న నానుడి ఉంది. ఇప్పటివరకూ జరిగిన అన్ని పరిణామాల్లోనూ ఆయన తనదైన మార్కును చూపించుకుంటూ వచ్చారు. ఇప్పుడు తాజాగా విశాఖను పరిపాలనా రాజధానిగా చేస్తానని చెప్పిన ఆయన మాటలపై నిన్నమొన్నటి వరకూ అందరిలోనూ కొంత సందిగ్ధత నెలకొంది. ఇప్పుడా సందిగ్ధతకు ఆయన ఫుల్‌స్టాప్ పెట్టి తన కార్యాచరణతో సమాధానం చెప్పేందు సిద్ధమౌతున్నారు. విశాఖలో వారంలో రెండు రోజులపాటు బసచేసి పరిపాలన అక్కడ నుండే కొనసాగించేందుకు కార్యోన్ముఖులవుతున్నారు. ఇందుకు సంబంధించి దాదాపుగా కార్యాచరణ సిద్ధమైనట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి నివాసానికి సంబంధించిన ఏర్పాట్లు కూడా దాదాపుగా పూర్తయ్యాయని తెలుస్తోంది. విశాఖ పోర్టు ట్రస్టు గెస్ట్ హౌస్‌లో ఆయన బస చేయనున్నట్లు సమాచారం. అక్కడి నుండే అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

**మార్చి 22న పోర్టు ట్రస్ట్ గెస్ట్ హౌస్‌లో మకాం :**

మార్చి 22న విశాఖలో బసకు ఆయన ముహూర్తంగా నిర్ణయించినట్లు సమాచారం. ఈ రోజు నుండి వారంలో రెండు రోజుల పాటు అక్కడే బస చేయనున్నారని తెలుస్తోంది. వారంలో రెండు రోజుల పాటు– విశాఖపట్నం నుంచి పరిపాలన సాగించడానికి సమాయాత్తమౌతోన్నారు. ప్రతి సోమ, మంగళవారాల్లో ఆయన అక్కడే బస చేయనున్నారు. ఈ రెండు రోజులు కూడా అధికారిక సమావేశాలు, సమీక్షలన్నీ విశాఖ నుంచే కొనసాగించనున్నారు. అందుకు తగ్గట్లుగా సిద్ధంగా ఉండాలని అధికార యంత్రాంగానికి కూడా మౌఖిత ఉత్తర్వులు అందినట్లు సమాచారం. అయితే, దీనిని అధికారిక వర్గాలు మాత్రం కొట్టిపారేయడం లేదు. ఈరెండు రోజులు ఆయన విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్ అతిథి గృహంలో బస చేస్తారని ప్రాథమికంగా నిర్ణయించినట్లు– చెబుతున్నారు. ముఖ్యమంత్రి బస చేయడానికి అనువుగా విశాఖ పోర్ట్ ట్రస్ట్ గెస్ట్ హౌస్ లో మార్పులు చేర్పులు చేయనున్నట్లు– తెలుస్తోంది.

## వివేకా హత్య కేసులో ఒక స్పష్టత రాబోతోంది: రఘురామకృష్ణరాజు

**త్వరలో గంగిరెడ్డి పిటిషన్ వస్తోందన్న రఘురామ**
**షర్మిల వ్యాఖ్యలను ప్రస్తావించిన వైనం**
**ఏపీ లిక్కర్ వ్యవహారంపై కేంద్రం దృష్టిసారించాలని విజ్ఞప్తి**



అమరావతి :నరసాపురం ఎంపీ రఘురామకృష్ణరాజు పలు అంశాలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వైఎస్ షర్మిల నిన్న ఒక టీవీ చానల్ కు ఇంటర్వ్యూ ఇచ్చారని, వివేకా మరణం వైఎస్సార్ కుటుంబానికి బాధాకరమైన విషయం అని అన్నారని వెల్లడించారు. బాధ్యులను కఠినంగా శిక్షించాలని షర్మిల స్పష్టంగా చెప్పిందని అన్నారు. ఈ వ్యవహారంలో త్వరలో గంగిరెడ్డి పిటిషన్ కూడా వస్తోందని, వివేకా హత్య కేసులో ఒక స్పష్టత రాబోతోందని రఘురామ పేర్కొన్నారు. ఇతర అంశాలపై స్పందిస్తూ... ఏపీలో వేల కోట్ల రూపాయల లిక్కర్ బిజినెస్ జరుగుతోందని తెలిపారు. 3 వేల వైన్ షాపులు ఉంటే, 11 షాపులకు డిజిటల్ చెల్లింపుల విధానం ఏర్పాటు చేశారని వెల్లడించారు. ఏపీ లిక్కర్ వ్యవహారంపై కేంద్రం దృష్టి సారించాలని రఘురామ కోరారు. సీఎం జగన్ పట్టభద్రుల ఓటు హక్కు తీసుకోలేదని, పులివెందుల వెళ్లి ఓటు తీసుకోవాల్సి ఉండడంతో, అంత ఖర్చు ఎందుకని అనుకుని ఉంటాడు అని వ్యంగ్యం ప్రదర్శించారు. ఇక, సీఐడీ మాజీ చీఫ్ సునీల్ కుమార్ పై గూగుల్ టేక్ ఔట్ ఉపయోగించి చర్యలు తీసుకోవాలని అన్నారు. సునీల్ కుమార్ పై చర్యలు తీసుకోవాలని తాను కేంద్రానికి లేఖ రాశానని రఘురామ గుర్తు చేశారు. ఇదే అంశంపై డీజీపీకి చీఫ్ సెక్రటరీ లేఖ రాశారని వెల్లడించారు.

## విద్యాసంస్థల్లో ర్యాగింగ్ కు పాల్పడితే శిక్ష తప్పదు: మంత్రి బొత్స

విజయవాడ లయోలా కాలేజీలో సైన్స్ ఎగ్జిబిషన్ ప్రారంభించిన మంత్రి బొత్స
విద్యాసంస్థల్లో ర్యాగింగ్ పై నిషేధం ఉందని వెల్లడి
ర్యాగింగ్ పై అవగాహన కల్పించామని వివరణ



**అమరావతి** :ఏపీ విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ విజయవాడ ఆంధ్రా లయోలా కాలేజీలో ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ ను నేడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏపీలోని విద్యాసంస్థల్లో ర్యాగింగ్ పై నిషేధం ఉందని స్పష్టం చేశారు. ర్యాగింగ్ కు పాల్పడితే శిక్ష తప్పదని హెచ్చరించారు. పాఠశాల స్థాయి నుంచి ఉన్నత విద్య వరకు ర్యాగింగ్ పై అవగాహన కల్పించామని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది ఎదురైనా అధ్యాపకులకు చెప్పాలని బొత్స సూచించారు. ఇక, మరే రాష్ట్రంలో లేని రీతిలో ఏపీ ప్రభుత్వం విద్యారంగంపై శ్రద్ధ చూపుతోందని అన్నారు. విద్యార్థుల మేలు కోసం తమ ప్రభుత్వం చేస్తున్న కృషిని విద్యార్థులు గమనించాలని పేర్కొన్నారు. విద్యా దీవెన, విద్యా కానుక, ముఖ్యమంత్రి గోరుముద్ద వంటి పథకాలను అమలు చేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను విద్యార్థులు ఉపయోగించుకోవాలని తెలిపారు. ఇక, సైన్స్ ఎగ్జిబిషన్ ల ద్వారా విద్యార్థుల్లో ఉన్న సామర్థ్యాలను వెలికితీయాలని ఉపాధ్యాయులకు సూచించారు.

## సీబీఐ కస్టడీకి ఢిల్లీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియా

ఢిల్లీ: ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాను ఢిల్లీ కోర్టు సీబీఐ కస్టడీకి ఇచ్చింది. ఆయన మార్చి 4 వరకు సీబీఐ కస్టడీలో ఉండనున్నారు. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో సిసోడియాను విచారించిన సీబీఐ.. ఎనిమిది గంటల తర్వాత అదుపులోకి తీసుకున్నట్లు ప్రకటించింది. ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో ఉప ముఖ్యమంత్రిని సీబీఐ హాజరుపరిచింది. ఆ తర్వాత సిసోడియాను ఐదు రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని సీబీఐ తరఫు న్యాయవాది కోర్టును కోరారు. ఎందుకు సిసోడియా రిమాండ్ అడుగుతున్నారని న్యాయమూర్తి ప్రశ్నించారు.

సిసోడియాను ఇంకా విచారించి, వివరాలు రాబట్టాల్సి ఉందని తెలిపారు.సిసోడియా ఒకేసారి పలు మొబైల్ ఫోన్లు, సిమ్‌కార్డులను మార్చి.. నిందితులతో మాట్లాడిన సాక్షాలను మాయం చేశారని సీబీఐ తరఫు న్యాయవాది విచారించారు. మద్యం పాలసీలో చివరి నిమిషంలో మార్పులతో లైసెన్స్?లు పొందిన వారికి లబ్ధి చేకూర్చారని ఆరోపించారు. లిక్కర్ పాలసీలో కమిషన్‌ను 5 నుంచి ఏకంగా 12 శాతానికి పెంచారని



ఆరోపించారు. కేసులో ఇప్పటికే అరెస్టయిన నిందితులు ఇచ్చిన వాంగ్మూలాలను సైతం జడ్జి ముందుంచారు. మరోవైపు సిసోడియా విచారణకు పూర్తి స్థాయిలో సహకరిస్తున్నారని ఆయన తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకువచ్చారు.


ఫూలే – అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)
(A Unit of JAC Regn. No. 1047 of 2016)
Central Office: # 6-2-29/3/12, 3rd Floor, Doublat Plaza, Lakdi-Ka-Pool, Hyderabad - 500 004
E-mail : ambedkarrajaneethimovement@gmail.com website : www.puleambedkarrajyadhikarasamithi.com

ఆత్మ గౌరవ పరిరక్షణే మన లక్ష్యం – రండి కదలిరండి

బహుజన మిత్రులారా !
జై భీమ్

భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 74 సంవత్సరాలు అయినప్పటికీ 85% బహుజనుల సమస్యలు సమస్యలుగానే ఉంటున్నాయి.

అత్యధిక జనాభా కలిగి ఉన్న బహుజనులు కూడా, బహుజన సమస్యలను మెమోరాండం ద్వారానే ప్రభుత్వాలను అడుక్కుంటునారు. సమస్యలు అర్థం కాని అల్పసంఖ్యాక ఆధిపత్యకులాలు ఈ దేశాన్ని ఏలుతున్నారు. మన దేశాభివృద్ధి జరగాలంటే సమస్యలకు పరిష్కారం తెలిసిన బహుజనులు, ఫూలే పోరాట పటిమతో బాబాసాహెబ్ డా॥ బి.ఆర్. అంబేడ్కర్‌గారు రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులతో ఒకరి సమస్యను ఒకరు సమర్థించు కుంటూ చేయి చేయి కలిపి ముందుకు సాగుదాం. బహుజన కులాల మధ్య అంతరాలను తొలిగించి సభ్యత్వాలను పెంపొందిస్తూ బహుజనుల ఆత్మ గౌరవాన్ని కాపాడుకొందాం.

సమ సమాజ స్థాపనకు ఈ సామాజిక ఉద్యమంలో లక్షలాది మంది మెంబర్స్‌గా చేరడం వల్ల మన సమస్యలను మనమే పరిష్కరించుకోవడమే కాకుండా బహుజన రాజ్యాధికారం వైపు నడిపించగలము.

ప్రధాన ఆశయాలు

సమసమాజ స్థాపనకు ఫూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)
అశయాల పట్ల అవగహన కల్పించడానికి రండి కదలి రండి.

1. బహుజన సమస్యలను సంవత్సరాల తరబడి పరిష్కారం కాకుండా పేద వాడిని ఇంకా పేదవాడుగా.... గుడిసెలను ఇంకా పూరిగుడిసెలుగా... మురికి వాడలను ఇంకా మురికి కుపాలుగా చేస్తూ.. అల్ప సంఖ్యాక ఆధిపత్య కులాలు పరిపాలిస్తున్నారు. అందువల్ల దేశాభివృద్ధి కావాలంటే సమస్యలను పరిష్కరించే సత్తా ఉన్న అత్యధిక జనాభా కలిగిన బీసీలను ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలనేది ప్రతిపాదన.
2. మహిళలను అబలలుగా ఈ సమాజం చిత్రీకరిస్తుంది. కాబట్టి అబల కాదు సబల అని నిరూపించడానికి అన్ని రంగాల్లో మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించాలని ప్రతిపాదిస్తుంది.
3. ఏ కులం సమస్యలు ఆ కులం వారికే తెలుస్తాయి. కానీ 40 లక్షల జనాభా ఉన్న కులాలు ఇంకా అసెంబ్లి మెట్లు ఎక్కలేదు. కాబట్టి 5 లక్షల జనాభా ఉన్న ప్రతి కులం నుండి నాయకులను అసెంబ్లీకి ఎమ్మెల్యేలుగా పంపాలని ప్రతిపాదన.
4. రిజర్వేషన్ల వల్ల రాష్ట్రం నాశనం అవుతుందని కొంతమంది అల్ప సంఖ్యాకులయిన పాలక కులాల వారు బాధపడుతున్నారు. అందువల్ల భారత రత్న బాబా సాహెబ్ డా॥ బి.ఆర్. అంబేడ్కర్ గారు భారత రాజ్యంగ పీఠికలో ప్రతిపాదించిన సమానత్వ సిద్ధాంతం ప్రకారం రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికన అన్ని రంగాల్లో అవకాశాలు కల్పిస్తూ మీరెంతో మీకంత (మీ జనాభా ఎంతో మీకంత రిజర్వేషన్) అని ప్రతిపాదిస్తుంది.
5. డా॥ బి.ఆర్. అంబేడ్కర్ గారు ప్రతిపాదించిన విధంగా ముస్లీం, క్రిస్టియన్, ఎస్సీ, ఎస్టీ, బుద్ధిస్టులకు సేపరేట్ ఎలక్టోరేట్ (ప్రత్యేక నియోజక వర్గాలు) అవసరమని ప్రతిపాదిస్తుంది.
6. సమతా కులం : కులాంతర వివాహం చేసుకున్న వారి యొక్క పిల్లలకు సమతా కులంగా నామకరణం చేస్తే ప్రభుత్వం అంగీకరించాలి. ఆ నవ తరానికి ఆర్థిక, రాజకీయ, ఉద్యోగ, విద్యా రంగాలలో ప్రాముఖ్యత ఇవ్వాలి మరియు వారి తల్లిదండ్రులకు ప్రాముఖ్యతతో కూడిన రక్షణ కల్పించాలి. తద్వారా 150 సంవత్సరాలలో అంబేడ్కర్ కోరుకున్న కుల రహిత సమాజాన్ని చూడవచ్చు.

ఈ ప్రతిపాదనలలో ఏ ఒక్క ప్రతిపాదనను అంగీకరించినా... వారు ప్రతి ఒక్కరూ వారి వారి కుటుంబ సభ్యులతో సహా http://www.puleambedkarrajyadhikarasamithi.com/ వెబ్సైట్ ద్వారా సభ్యులుగా చేరి ఆశయ సాధనకు మద్దతు తెలిపి, బహుజన ఆత్మగౌరవాన్ని పరిరక్షించు కునేందుకు రండి.. కదలి రండి...

కమిటీల నిర్మాణం

రెండు తెలుగు రాష్ట్రాలలో రాష్ట్ర, జోనల్, పార్లమెంట్, అసెంబ్లీ, మండల స్థాయిలలో కమిటీల నిర్మాణం జరుగుతుంది.
ప్రతి కమిటీలో కనీసం 21 మంది లేదా అంతకంటే ఎక్కువమంది సభ్యులుగా ఉంటారు.
అదేవిధంగా ప్రతి కమిటీలో కనీసం 7 కులాలనుండి లేదా అంతకంటే ఎక్కువ కులాల నుండి ప్రాతినిధ్యం కలిగివుంటుంది
Contact No : 7660027683

# ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం.. బుచ్చిరెడ్డిపాలెం వయా జెండా దిబ్బ బైపాస్



బుచ్చి టౌన్ ప్రజాపాలన ప్రతినిధి: :బుచ్చి నగరం శర్వ వేగంగా అభివృద్ధి చెందుతోంది.దింతో జనభా వాహనాల రద్దీతో ఎక్కడ చూసినా ట్రాపిక్, ట్రాఫిక్. రోజు రోజుకు పెరిగిపోతున్న పరిస్థితి నెలకొంది.బుచ్చి నగరానికి చుట్టూ ప్రక్కల మండలాలు, సంగం, దగదర్తి ,రాజుపాలెం వంటి ప్రాంతాల నుంచి ప్రజలు, విద్యార్థులు, వ్యాపారులు, రైతులు ఉద్యోగులు నిత్యం పెద్ద సంఖ్యలో రాకపోకలు సాగిస్తుంటారు.దీనికి తోడు పట్టణంలో అభివృద్ధి పనులు పేరిట డ్రైనేజీ నిర్మాణ పనులు చెపట్టుతున్నారు.అంతేకాక వీధి వ్యాపారుల తోపుడు బండ్లు , పార్కింగ్ ఓ క్రమ పద్దతిలో లేకపోవడం నగరానికి తగ్గ రోడ్లు విస్తరణ చేపట్టక పోవడం ట్రాఫిక్ సమస్య ఓ ప్రధాన కారణం అని చెప్పవచ్చు.తద్వారా ట్రాఫిక్ సమస్యలు మాత్రవే కాదు, పర్యావరణ కాలుష్యం, వాయు కాలుష్యం పెరిగిపోతున్నాయి. ఈ అభివృద్ధి చెందుతున్న నగరంలో ఏర్పడే పద్మవ్యూహం లాంటి ట్రాఫిక్ నుంచి తప్పించుకుంటూ ప్రయాణాన్ని ముందుకు సాగించడంతో పుణ్యకాలం కాస్త గడిచిపోతుంది. ఇంత భారీగా ఉన్న ట్రాఫిక్ ను నియంత్రించడానికి పోలీసులు ఇప్పటివరకు చర్యలు తీసుకున్నప్పటికీ అనూహ్య పరిస్థితుల్లో ప్రవమాదాలు చోటుచేసుకుంటున్నాయి. బాంబేరోడ్డు అంబేద్కర్ విగ్రహం, రాజశేఖర్ రెడ్డి విగ్రహాల వద్ద ఉదయ కాలంలో నిత్యం ట్రాఫిక్ సమస్య తలెత్తుతుంది.దింతో నగర ప్రజలు ట్రాఫిక్ పద్మవ్యూహం నుంచి ఎలా బయటపడాలో తెలియక తలలు పట్టుకుంటున్నారు.దింతో ప్రజలు, అధికారులు, నాయకులు గతంలో ప్రతిపాదించిన బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీకి బైపాస్ శరణ్యమంటున్నారు.గతంలో బుచ్చిరెడ్డిపాలెం నగరానికి జాయింట్ త్రీసభ్యకమిటి ద్వారా బైపాస్ రోడ్డు సర్వే కూడా జరిగి ఉంది.ఇ విషయంపై అప్పటి ప్రజాప్రతినిధులు అధికారులు బుచ్చికి బైపాస్ చాలా అవసరమని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు దృష్టికి తీసుకొని వెళ్లిన సంఘటనలు ఉన్నాయి.ఈ బైపాస్ చెల్లాయి పాలెం రోడ్డు సమీప నుండి జండా దిబ్బ మీదుగా కరెంట్ ఆఫీస్ వద్దకి బైపాస్ రోడ్డు వరకు ఉంటుంది..ఈ నిర్మాణం జరిగితే బుచ్చిరెడ్డిపాలెంలో ట్రాఫిక్ నగరపాలక పంచాయతీ భవిష్యత్తులో గ్రేడ్-2 మున్సిపాలిటీ స్థాయికి ఎదిగే అవకాశం ఉంది.బైపాస్ రోడ్డు విషయాన్ని మరల కేంద్ర రాష్ట్ర నాయకులు దృష్టికి తీసుకొని వెళ్లేందుకు నేతల సన్నాహాలు చేస్తున్నట్టు విశ్వాసనీయ వర్గాల భోగట్టా.సల్మాన్ పురం జండా దిబ్బ తదితర గ్రామాలు బుచ్చిరెడ్డిపాలెం నగరపాలక పంచాయతీలో విలీనం అయ్యే అవకాశం స్పష్టంగా కనబడుతోంది.ఏది ఏమైనప్పటికీ బుచ్చిరెడ్డిపాలెం పురపాలక సంఘానికి బైపాస్ రోడ్డు తీసుకువచ్చే నేతలు సన్నాహాలు బలంగా ఉన్నట్లు సమాచారం

# ఔట్సోర్సింగ్ కార్పొరేషన్ లో ఆరోగ్య మిత్రాలకు కేడర్ వన్ మరియు సమాన పనికి సమాన వేతనం ఉద్యోగ భద్రత కల్పించాలి: రాష్ట్ర అధ్యక్షుడు మాచర్ల బుజ్జి



గుంటూరు: ప్రజాపాలన ప్రతినిధి: నవరత్నాల్లో ఒక భాగమైన డాక్టర్ వైయస్సార్ ఆరోగ్యశ్రీ పథకంలో పనిచేస్తున్న ఆరోగ్య మిత్రుల జీవితాల్లో వెలుగులు నింపాలని రాష్ట్ర అధ్యక్షుడు మాచర్ల బుజ్జి కోపరేటివ్ హాస్పిటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తమ ఆవేదనను వ్యక్తం చేశారు ముఖ్యమంత్రి గారు పాదయాత్రలో ఇచ్చిన హామీని నెరవేర్చాలని పలు దఫాలుగా ప్రిన్సిపల్ సెక్రెటరీ గారికి మరియు ఆరోగ్యశ్రీ ట్రస్ట్ సీఈఓ కు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య మిత్ర దళిత గిరిజన కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమైక్య కార్యదర్శి కాకాని అప్పారావు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలలో అతి ముఖ్యమైన పేదవాడి సంజీవిని అయినా ఆరోగ్య శ్రీ పథకంలో 15 సంవత్సరం నుండి పనిచేస్తున్నామని మాకు రావలసిన ఆంధ్రప్రదేశ్ ఔట్సోర్సింగ్ కార్పొరేషన్ లో మా ఉద్యోగానికి ఎటువంటి క్యాడర్ లేదని 16 సంవత్సరాల నుండి పనిచేస్తున్న ఇంతవరకు గుర్తింపు లేదని ఒక కేడర్ లేదని ఆవేదన వ్యక్తం చేశారు ముఖ్యమంత్రి గారు పాదయాత్రలో మన ప్రభుత్వం వస్తే తప్పకుండా మీకు ఉద్యోగ భద్రత సమాన పనికి సమాన వేతనం ఇవ్వటం జరుగుతుందని ఆనాడు చెప్పడం జరిగినది ఆ మాటను నెరవేర్చి మా జీవితాలు వెలుగు నింపాలని సీనియర్ టిక్ తగ్గ గుర్తింపుని ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు మాకు రావలసిన కేటగిరి 1 ఇవ్వాలని పలుమార్లు వినతి పత్రాలు ఇవ్వడం జరిగినది వైద్య ఆరోగ్య శాఖ మంత్రి గారికి ఇప్పటికి మూడుసార్లు కలిసి మా న్యాయమైన డిమాండ్ ను తీర్చాలని మమ్మల్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఎన్నోసార్లు వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది కానీ ఇంతవరకు మాకు రావాల్సిన సమాన పనికి సమాన వేతనం కేడర్ వన్ రాలేదని వారు తమ ఆవేదనను పత్రిక ప్రకటన ద్వారా వ్యక్తం చేశారు

ఆరోగ్య మిత్రుల యొక్క డిమాండ్స్

1 11వ పిఆర్సి లో నష్టపోయిన ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు 30% జీతాలు పెంచాలని ఉద్యోగ భద్రత కల్పిస్తూ సమాన పనికి సమాన వేతనం అమలు చేసి ఔట్సోర్సింగ్ ఉద్యోగులను సీనియార్టీ ప్రకారము గుర్తించి కేటగిరి 1 ఇవ్వాలని కోరారు ప్రతి సంవత్సరం ఒక ఇంక్రిమెంట్ ఇవ్వాలని. ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని వారి కుటుంబాలలోని తల్లిదండ్రులకు వృద్ధులకు వికలాంగులకు పింఛను మంజూరు చేయాలని. ప్రభుత్వ ఉద్యోగుల వలె సాధారణ మరియు సిక్కు లీవులు మంజూరు చేయాలని. పెండింగ్లో ఉన్న ఆరోగ్య మిత్రాల జీతాలు వెంటనే చెల్లించాలని. హెచ్చరి పాలసీ అమలు చేయాలి వారు కోరారు కార్యక్రమంలో ఆరోగ్య మిత్రలు శ్రీను అప్పారావు హరినాయక్ తదితరులు పాల్గొన్నారు

# డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించండి

**యర్రగొండపాలెం నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు మరియు రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి గొట్టిపాటి హరికృష్ణ**



ప్రజాపాలన ప్రతినిధి: తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని దోర్నాల మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో యర్రగొండపాలెం నియోజకవర్గ ఇంచార్జి శ్రీ గూడూరి ఎరిక్షన్ బాబు గారు మరియు తెలుగు యువత అధికార ప్రతినిధి గొట్టిపాటి హరికృష్ణ గారు పిలుపునిచ్చారు. అనంతరం దోర్నాల పట్టణం లో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలసి ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యావంతుడు,మంచి వ్యక్తి, సమాజం పట్ల బాధ్యత, అవగాహన కలిగి, సమస్యలపై పోరాటం చేసి, ఆ సమస్యలకు పరిష్కారం చూపే వ్యక్తి డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి. ఈ కార్యక్రమంలో దోర్నాల మండల మాజీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అంబటి వీరా రెడ్డి, , రాష్ట్ర %ుచీుఖజ% ప్రధాన కార్యదర్శి బట్టు సుధాకర్ రెడ్డి, రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి వల్లభనేని కాశయ్య, ఒంగోలు పార్లమెంట్ ఉపాధ్యక్షులు షేక్. మాబూ, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు జంగిలి పిచ్చయ్య, రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షులు జడి లక్ష్మయ్య, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు దొడ్డ శేషాద్రి, జిల్లా %ుచీుఖజ% ప్రధాన కార్యదర్శి ఈదర మల్లయ్య, మండల వాణిజ్య విభాగ అధ్యక్షుడు దేసు నాగేంద్రబాబు, మైనారిటీ నాయకులు షేక్. సమద్ భాష, జిల్లా %ాజ% సెల్ నాయకులు చంటి, చిన్న దోర్నాల సర్పంచ్ చిన్న దోర్నాల సర్పంచ్ గుండారెడ్డి వెంగళ్రెడ్డి, చాట్ల ఏసులు, కొప్పుల సుబ్బారెడ్డి, సోమేపల్లి శేఖర్ బాబు గుండారెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, నగెళ్ళ సత్యనారాయణ, చిట్టే శివ రెడ్డి, పోల్ రెడ్డి, చల్లా వెంకటేశ్వర్లు, షేక్ బాషా, షేక్ మౌలాలి, షేక్ రఫీ, పఠాన్ ఖాన్, కటికల దానం, యలకపాటి చెంచయ్య, యలకపాటి బాబు, వెంకట నారాయణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తీవ్ర అస్వస్థత.. కండిషన్ సీరియస్



హైదరాబాద్ :ప్రజాపాలన ప్రతినిధి: పీసీసీ మాజీ చీఫ్ డి. శ్రీనివాస్‌కు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలుస్తోంది..డీఎస్‌కు ఫిట్స్ రావడంతో ఆయన కుటుంబ సభ్యులు ఆయనను హుటాహుటిన సిటీ న్యూరో ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం చికిత్స జరుగుతోంది. ఈ విషయాన్ని ఆయన కుమారుడు, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ స్వయంగా ట్విటర్ వేదికగా వెల్లడించారు.తన తండ్రి తీవ్ర అనారోగ్యం బారిన పడ్డారని.. ఆసుపత్రిలో చికిత్స జరుగుతోందని కాబట్టి రెండు రోజుల పాటు అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనలేనని ట్విటర్ వేదికగా తన కార్యకర్తలకు తెలిపారు. నేడు రేపు తన కార్యక్రమాలన్నింటినీ రద్దు చేసుకుంటున్నట్టు వెల్లడించారు. "మా నాన్న డి. శ్రీనివాస్ గారు తీవ్ర అనారోగ్యం కారణంగా ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నారు" అని అరవింద్ తన ట్వీట్‌లో తెలిపారు.

# అన్ని సెక్షన్లు పై దృష్టి పెట్టిన దుర్గగుడి చైర్మన్, కమిటీ సభ్యులు..



ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: విజయవాడ పశ్చిమ నియోజకవర్గం శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం నూతన పాలకమండలి చైర్మన్ మరియు పాలకమండలి సభ్యులుతో కలిసి శనివారం దేవస్థానంలో ఉన్నటువంటి అనేక సెక్షన్లలో కి వెల్లి పూర్తి వివరాలు అడిగి తెలుసుకుని అక్కడ జరుగుతున్న విధివిధానాలపై అవగాహన తెలుసుకున్నారు అలాగే లడ్డు ప్రసాదాల తయారీ కేంద్రంలో. పచారి స్టోర్స్ లో .సిబ్బంది అటెండెన్స్ .వీఐపీల ఫోటో కాల్ సెక్షన్లో లో.. పర్యవేక్షించి వాటికి సంబంధించిన పూర్తి సమాచారాన్నితెలుసుకున్నారు . ఈ సందర్భంగా పాలకమండలి చైర్మన్ కర్నాటి రాంబాబు మాట్లాడుతూ దేవస్థానం అధికారులకు. సిబ్బందికి. మరియు సెక్యూరిటీ సిబ్బందికి. పలు సూచనలు చేశారు. దేవస్థానంలో ఎటువంటి అవకతోకలుకు పాల్పడిన మా కమిటీ సహించేది లేదని. మీరంతా సక్రమంగా ఉద్యోగాలు చేస్తూ అమ్మవారి ఆలయ ప్రతిష్టకు పెంచే విధంగా పనిచేయాలని అన్నారు. చైర్మన్ వెంట పాలకమండలి సభ్యులు. బుద్ధా రాంబాబు..కట్టా సత్తయ్య. చింకాశ్రీనివాసరావు, పాల్గొన్నారు

# ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థి ఇల్లీపిల్లి అప్పలరాజు కు ఓటును వెయ్యండి




విశాఖ. ప్రజాపాలన ప్రతినిధి: ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థి ఇల్లీపిల్లి అప్పలరాజు భీమిలి నియోజకవర్గం తగరపువలస ప్రాంతంలో ఉపాధ్యాయులు ని ప్రజాప్రతినిధులుని కలిసి మొదటి ప్రాధాన్యత ఓటు వేయమని అడగడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి అప్పలరాజు మాట్లాడుతూ. ఉద్యోగస్తులను. పార్టీ నాయకులను .ఎడ్యుకేషన్ పర్సన్స్ ను కలిసి మాట్లాడటం జరిగింది.. ఈ విషయాలుపై. పార్టీ వాళ్లకు కావాల్సిన వ్యక్తులను నియమిస్తుంది.. కానీ స్వతంత్ర అభ్యర్థులు పోటీ చేస్తున్న వాళ్లు ఒక మంచి ఉద్దేశంతో తోటి వాళ్లకి ఏదో ఒక విధంగా సహాయం చేయాలని మంచి సంకల్పంతో.. ధన బలం .పార్టీ బలం లేకపోయినా. ప్రజల సంకల్పంతో విజయాన్ని సాధించేందుకు. స్వతంత్ర అభ్యర్థుల పోటీలో నిలబడతారని అందులో భాగంగానే ఈసారి.ఇల్లీపిల్లి అప్పలరాజు అనే నేను ఓ మంచి సంకల్పంతో ఎమ్మెల్సీగా స్వతంత్ర అభ్యర్థి గా.ఉత్తరాంధ్ర పోటీ చేస్తున్నాను కాబట్టి చదువుకున్న విద్యావేత్తలు అందరూ మంచి ఆలోచనతో. ఆలోచించి ఓటు వేయండి. స్వతంత్ర అభ్యర్థినే గెలిపించండి.. భావితరాల బంగారు భవిష్యత్తుకు మంచి మార్గాలను చూపిద్దాం. మీ అభిమానులు కోరుచు ఇల్లీపిల్లి అప్పలరాజు....

# జాబ్ మేళాలో 77 మంది పాలిటెక్నిక్ విద్యార్థులకు ఉపాధి

**సాంకేతిక విద్యాశాఖ కమీషనర్ చదలవాడ నాగరాణి**
**ఇంజనీర్ ట్రైనీలు, అప్రంటిస్ లుగా పలువురికి అవకాశం**
**విశాఖలో మరోవిడత మేళాకు మేధా సర్వో డ్రైవ్స్ సన్నద్ధం**



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : పాలిటెక్నిక్ విద్యార్థులకు తక్షణ ఉపాధి చూపాలన్న లక్ష్యం మేరకు సాంకేతిక విద్యా శాఖ నిర్వహిస్తున్న జాబ్ మేళాలు మంచి ఫలితాలను ఇస్తున్నాయని ఆశాఖ కమీషనర్ చదలవాడ నాగరాణి తెలిపారు. గత మూడు రోజులుగా నగరంలోని ఐలాపురం కన్వెన్షన్ సెంటర్‌లో మేధా సర్వో డ్రైవ్స్ ద్వారా నిర్వహించిన జాబ్ మేళాలో 48 మంది సర్వీస్ ఇంజనీర్ ట్రైనీలుగా, 29 మంది విద్యార్థులు అప్రెంటిస్‌లుగా ఎంపికయ్యారన్నారు. రాతపరీక్షలో అర్హత సాధించిన బాలికలకు త్వరలో హైదరాబాద్‌లో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారని నాగరాణి పేర్కొన్నారు. మొత్తం 218 మంది విద్యార్థులు మేళాకు హాజరుకాగా, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్ విభాగాలలో డిప్లొమా ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు ఉపాధి పొందగలిగారన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు డిప్లమా విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా సాంకేతిక విద్యాశాఖ అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. వందే భారత్ రైలు ప్రాజెక్టును మేధా సర్వో డ్రైవ్స్ చేపడుతుండగా, మరికొందరు పాలిటెక్నిక్ విద్యార్థుల ఆవశ్యకత సంస్థకు ఉంది. ఈ నేపధ్యంలో విశాఖలో మరో విడత జాబ్ మేళాను నిర్వహించాలని సాంకేతిక విద్యాశాఖ ప్రతిపాదించగా సంస్థ ప్రతినిధులు సానుకూలంగా స్పందించారని చదలవాడ నాగరాణి వివరించారు. జాబ్ మేళా నిర్వహణకు సంబంధించి సాంకేతిక విద్యాశాఖ నుండి డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ రామకృష్ణ, ఓఎస్ డిలు తిప్పేస్వామి, ఛైతన్య , మేధా సర్వో నుండి కస్టమర్ సపోర్ట్ అధిపతి మురళీధర్, అసిస్టెంట్ మేనేజర్ శివన్న తదితరులు కార్యక్రమాలను సమన్వయపరిచారు.

# రైతులకు ఏటీఎం సేవలు



నూజివీడు ప్రజాపాలన ప్రతినిధి : గ్రామీణ ప్రాంతాలలోని రైతులకు కార్పొరేట్ బ్యాంక్ స్థాయిలో అన్ని రకాల సేవలు అందించేందుకు కేడీసీసీ బ్యాంకు ముందుంటుందని నూజివీడు శాసనసభ్యులు శ్రీ మేక వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. నూజివీడు నియోజకవర్గం పరిధిలోని మండల కేంద్రమైన ఆగిరిపల్లి గ్రామంలో గల కేడీసీసీ బ్యాంకు ఆవరణములో సోమవారం ఏటీఎం కేంద్రాన్ని ఎమ్మెల్యే మేక వెంకట ప్రతాప్ అప్పారావు, కేడీసీసీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేక వెంకట ప్రతాప్ అప్పారావు మాట్లాడుతూ ఇక్కడి బ్యాంకు పరిధిలో నరసింగపాలెం, కృష్ణవరం,తోటపల్లి, ఆగిరిపల్లి, ఈదర, శోభనపురం, కనసనపల్లి, ఈదులగుడెం , అడవినెక్కలం లతో మొత్తం 9 గ్రామపంచాయతీలలోని రైతాంగం సేవలు పొందుతున్నట్లు తెలిపారు. రైతుల ఆర్థిక అభివృద్ధి కోసం డైనమిక్ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి అవిశ్రాంతంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. కేడీసీసీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ 18.35 లక్షల రూపాయల వ్యయంతో ఏటీఎం కేంద్రాన్ని మరియు బ్యాంక్ ఆధునీకరణ ఏర్పాటు చేశామని, ఇక్కడ కేడీసీసీ బ్యాంకు 184 కోట్ల టర్నోవర్ తో వ్యాపారం చేస్తున్నట్లు తెలిపారు. కార్పొరేట్ బ్యాంకులకు పోటీగా ధీటుగా వ్యాపారం కొనసాగిస్తూ లాభాల బాటలో ముందడుగు వేస్తుందని అన్నారు. ఈ సౌకర్యాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ కే.మరియమ్మ , సూపర్వైజర్ గణేష్, అన్ని సొసైటీల ప్రెసిడెంట్లు, సెక్రెటరీలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నారై లో ప్రారంభమైన సన్ రైజ్ 2కే23




నూజివీడు ప్రజా పాలన ప్రతినిధి:నూజివీడు నియోజకవర్గ పరిధిలోని ఆగిరిపల్లి మండలం పోతవరప్పాడు గ్రామంలోని ఎన్నారై ఇనిస్ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం సన్రైస్ 2 కే 23 ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డాక్టర్ ఆర్ వెంకట్రావు మాట్లాడుతూ అసాధారణ నైపుణ్యాలతో ఉజ్వల భవిత విద్యార్థులు పొందగలరని అన్నారు.67 విభాగాలలో జరిగే పోటీలందు నాలుగు వేల మంది విద్యార్థులు పాల్గొంటున్నట్లు తెలిపారు. ఇది ఇంజనీరింగ్ విద్యార్థులకు సువర్ణ అవకాశంగా అభివర్ణించారు. కళాశాల ప్రిన్సిపల్ సి నాగభాస్కర్ మాట్లాడుతూ జాతీయ అంతర్జాతీయ సెమినార్లలో విద్యార్థులు పాల్గొనడం వల్ల వారిలోని సృజనాత్మక శక్తి, నాయకత్వ లక్షణాలు పెరుగుతాయి అన్నారు. వీటి ద్వారా విద్యార్థి దశలోనే అన్ని విభాగాలలో నిష్ణాతులు కాగలరని తెలిపారు. పేపర్ ప్రజెంటేషన్ పోస్టర్ ప్రజెంటేషన్ రూపొందించటం జరిగిందన్నారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ కే రోశయ్య మాట్లాడుతూ విద్యార్థి జీవితం ఉదయించే సూర్యుని మాదిరిగా సమాజంలోని అజ్ఞానం అనే చీకట్లను పారద్రోలి విజ్ఞానమని వెలుగులు ప్రసరింప చేయాలన్నారు. ఈ సదస్సులో నాలుగువేల మంది విద్యార్థులు 67 రకాల విభాగాలలో పోటీపడుతున్నట్లు సిఎస్సి విభాగాధిపతి, ప్రోగ్రాం కన్వీనర్ డాక్టర్ డి సునీత తెలిపారు. కళాశాల అక్కడ మీకు కోఆర్డినేటర్ డాక్టర్ డి కైలాసరావు మాట్లాడుతూ విద్యార్థులకు జాతీయస్థాయి సదస్సుతోపాటుగా వివిధ సాంస్కృతిక పోటీలు కూడా నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సి ఎస్ ఈ డీన్ డాక్టర్ కె.వి సాంబశివరావు, ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ ఆర్ సునీత, ట్రిపుల్ ఈ విభాగాధిపతి డాక్టర్ ఎన్ సాంబశివరావు పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్రలో పాల్గొన్న మాజీమంత్రి జవహర్



కొవ్వూరు ప్రజాపాలన ప్రతినిధి:తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు తెలుగుదేశం పార్టీ యువనేత లోకేష్ కు పసుపు కండువా కప్పి అనంతరం యువ గళం పాదయాత్రలో పాల్గొన్న మాజీ మంత్రి వర్యులు శ్రీ కె.ఎస్ జవహర్ మరియు రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు కొత్తపల్లి ఆశిష్ లాల్ మరియూ కొవ్వూరు నాయకులు.

## ఎస్. సి. బాలుర సంక్షేమ వసతి గృహాన్ని సందర్శించిన సివిల్ జడ్జ్ కె.ప్రత్యూష కుమారి



రాజమహేంద్రవరం రూరల్: ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ కె.ప్రత్యూష కుమారి ధవళేశ్వరంలోని ఎస్.సి. బాలుర సంక్షేమ వసతి గృహమును సందర్శించారు. అక్కడి వసతులను పరిశీలించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందితో చెప్పారు. అనంతరం ధవళేశ్వరం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించారు. మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్థులకు అందిస్తున్న ఆహారాన్ని పరిశీలించారు. వసతులు, సదుపాయాల విషయంలో ఏ సమస్యలున్నా జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు తెలియజేయాలని పాఠశాల సిబ్బందితో అన్నారు.

## శుభ్రత మనందరి భద్రత.. జన్ సాహాస్ మరియు సేఫ్ వే సంస్థలు



కడియం: ప్రజాపాలన ప్రతినిధి: జన్ సాహాస్ మరియు సేఫ్ వే సంస్థల ఆధ్వర్యంలో ఇంటింటా పారిశుధ్యం అనే అంశంపై సోమవారం గ్రామపంచాయతీ ఆవరణలో కమ్యూనిటీ వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి విజయ్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత, "ఇంటింటా పారిశుధ్యం" కోసం అందరం పాటుపడాలని తెలిపారు. అందుకోసం ప్రత్యేకంగా జన్ సాహాస్ మరియు సేఫ్ వే సంస్థలు తమ గ్రామంలో ఈ ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించడం చాలా అభినందనీయమని తెలిపారు. గ్రామ సర్పంచ్ అమ్మాని ఏడుకొండలు మాట్లాడుతూ శానిటేషన్ గురించి చెప్పడం చాలా ఉపయోగకరమని, అందుకోసం మేము మా పూర్తి సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ "ఇంటింటా పారిశుధ్యం" అనే అంశాన్ని ప్రజల్లోకి పూర్తిస్థాయిలో తీసుకువెళ్లే అవకాశం వాలంటీర్లపై ఉందని తెలియజేసారు. జన్ సాహాస్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ దుర్గాప్రసాద్ పట్నాయక్ మాట్లాడుతూ తమ సంస్థ చాలా అంశాలపై పనిచేస్తుందని దానిలో భాగంగా ఈ గ్రామంలో పూర్తిస్థాయిలో శానిటేషన్ మీద పనిచేస్తుందని, ఈ కడియపులంక గ్రామపంచాయతీలో శానిటేషన్ వర్కర్లకు, పంచాయతీ వార్డు మెంబర్లకు, కమ్యూనిటీ వాలంటీర్లకు, పాఠశాలలోని విద్యార్థులకు శానిటేషన్ మీద పూర్తి అవగాహన తీసుకొచ్చేందుకు శిక్షణ తరగతులు మరియు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తద్వారా ఈ గ్రామాన్ని పరిశుభ్రతలో ముందు వరుసలో ఉంచుతామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రామ్ జీ, రిసోర్స్ పర్సన్ చిట్టి శంకర్, వెల్ఫేర్ సెక్రెటరీ రమేష్, జన్ సాహాస్ సంస్థ జన్ సాతి అందుకూరి తేజ మరియు కమ్యూనిటీ వాలంటీర్లు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలు

ప్రజాపాలన ఫిబ్రవరి 27 గోకవరం: రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు దేవీపట్నం మండలంలోని ఇందుకూరుపేట గ్రామానికి చెందిన గంట సత్తిబాబు జక్కల అమ్మాజీ అనే ఇద్దరు వ్యక్తులు మండలంలోని తిరుమలాయపాలెం గ్రామం వెళ్లి తిరిగి బైక్ పై వస్తుండగా మల్లెశాల నుండి తిరుమలయపాలెం మీదుగా వస్తున్న కారు బైక్ ను వెనకనుండి ఢీకొట్టడంతో సత్తిబాబు అమ్మాజీ లకు తీవ్ర గాయాలయ్యాయి వారిని తక్షణమే ఆదే కారులోనే గోకవరం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొచ్చారు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స చేసినా అనంతరం మరింత మెరుగైన వైద్యం కోసం బాధితురులను రాజమండ్రి ప్రభుత్వాసుపత్రికి తరలించారు

## క్రైస్తవులు ప్రార్థన మందిరాన్ని ధ్వంసం చేసి ప్రార్థనాపరులను చంపుతామని బెదిరించిన వారిపై తగు చర్యలు తీసుకోవాలి



బాపట్ల జిల్లా ప్రజా పాలన ఫిబ్రవరి 27:కర్లపాలెం మండలం నల్లమోతు వారి పాలెం గ్రామ పరిధిలో క్రైస్తవులు ప్రార్థన మందిరాన్ని ధ్వంసం చేసి ప్రార్థనాపరులను చంపుతామని బెదిరించిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని బాపట్ల ప్రాంతం గత 150 సంవత్సరాల నుంచి క్రైస్తవుల ప్రార్థన మందిరాలు క్రైస్తవ మిషనరీలు ఈ ప్రాంతంలో అన్ని కులాలకు సేవలు చేసి హిందూ ,ముస్లిం, క్రైస్తవులు కలిసిమెలిసి ఉండే ప్రాంతం బాపట్ల ఈ ప్రాంతంలో క్రైస్తవుల పైన గతంలో ఎప్పుడు కూడా మతోన్మాదులు దాడులు చేయడం చర్చిలు కూల్చడం జరుగుతున్నాయి మన బాపట్లలో జిల్లాగా ఏర్పడిన తర్వాత మొట్టమొదటిసారిగా కర్లపాలెం మండలం నల్లమోతు వారి పాలెం కొన్ని సంవత్సరాలుగా పూరిపాకలో ప్రార్థనలు చేసుకుంటున్నారు. ఆ స్థలానికి సంబంధించిన యజమానులు ఏమని వెంకట రమణ, %దీజ% కులమునకు చెందినవారు వారు క్రైస్తవులుగా ప్రార్థనలు జరుపుకుంటున్న రు ఈ మధ్యకాలంలో ఆ మందిరానికి ప్రార్థనకు వెళ్లిన వారిని గ్రామ బహిష్కరణ చేస్తామని హెచ్చరించారు. అప్పుడు ఉన్నటువంటి పోలీస్ అధికారులు వద్దకు వెళ్లి ఫిర్యాదు చేయగా కొంతకాలం సద్దుమణిగింది ఈనెల 20వ తారీకున స్థానికంగా ఉన్న అటువంటి 20 మంది ముకుముడంగా వచ్చి ప్రార్థన మందిరాన్ని కూల్చి చంపుతామని బెదిరిస్తున్నారు. ప్రార్థన నడుపుతున్న ఏమని ప్రసాద్ భార్య వెంకటరమణ కలిసి కర్లపాలెం ఎస్సై కి ఫిర్యాదు చేయగా పోలీస్ వారు వెంటనే స్పందించి చర్చి కూల్చిన వారిపై ఎఫ్ ఐ ఆర్ నెంబర్ 25/2020,బి23 క్రింద సెక్షన్ 143 , 448, 4 27, 509, 149 ఐపిసి క్రింద నమోదు చేసినారు మా మీద కేసు పెడతారని ముద్దాయిలు అంత కలిసి గడ్డపారలు తీసుకొని ఏసుప్రభు శిలువను, ఆయన ఫోటోలను ధ్వంసం చేశారు ప్రశాంతమైన వాతావరణాన్ని ఇలాంటి మతోన్మాదులు చర్చిలను కూల్చి గ్రామాల్లో వివాదాలకు కారం కూల్ అవుతున్నారు. ఆ గ్రామ శ్రేయస్సు కొరకు క్రైస్తవ మనోభావాలు దెబ్బతినకుండా ఎవరి మతాన్ని వారు గౌరవించుకునే లాగా ప్రశాంత వాతావరణన్ని ఏర్పాటు చేసి అక్కడ జరిగే ప్రార్థనలకు అంతరాయం జరగకుండా ప్రార్థనలకు వచ్చే పోయే విశ్వాసులకు రక్షణ కల్పించి ముద్దాయి ఉన్నటువంటి వారిని భవిష్యత్తులో క్రైస్తవ ప్రార్థన మందిరం జోలికి గాని తనలో ప్రార్థనలో పాల్గొనటువంటి మీదకు గాని రాకుండా చట్టపరమైన చర్యలు తీసుకొని పై ఉదయించబడిన ముద్దాయిని బైండోవర్ చేయవలసినదిగా కోరుచున్నాము. దళిత గిరిజనుల సంగాల నాయకుడు డాక్టర్ చారువాక కోరడం జరిగింది.

## అక్రమంగా తరలిస్తున్న గంజాయిపై పోలీసులు దాడి

**16 లక్షల 5 వేలు విలువగల గంజాయితోపాటు,లారీ స్వాధీనం ఒకరు అరెస్ట్**



జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి: గంజాయి పట్టుపడ్డ కేసుకు సంబంధించి సోమవారం జగ్గంపేట సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జగ్గంపేట సిఐ బి.సూర్య అప్పారావు వివరాలను వెల్లడించారు. అనకాపల్లి నుంచి తమిళనాడుకు లారీలో గంజాయి తరలిస్తున్నట్లు జగ్గంపేట సిఐ బి.సూర్య అప్పారావు, ఎస్ఐ సిహెచ్ విద్యాసాగర్ కు సమాచారం రావడంతో కాకినాడ జిల్లా ఎస్పీ రవీంద్రనాథ్ బాబు ఆదేశాల మేరకు సిఐ,ఎస్ఐలు వారి సిబ్బందితో జాతీయ రహదారిపై వాహన తనిఖీలు చేపట్టరు. జగ్గంపేట మండలం రామవరం జాతీయ రహదారి ప్రక్కన ఉన్న రాజస్థాన్ హర్యానా దాబా వద్ద పార్కింగ్ చేసిన లారీ తమిళనాడు వెళ్లేందుకు సిద్ధంగా ఉండటంతో పోలీసులకు అనుమానం వచ్చి ఆయొక్క గూడ్స్ లారీని తనిఖీ చేయగా 12 బస్తాల గంజాయి లభించిందన్నారు .దీంతో లారీ డ్రైవర్ ను అదుపులోకి తీసుకుని విచారించగా తాను 25 వేల రూపాయలు కిరాయికి అనకాపల్లిలోని ఒక వ్యక్తి వద్ద గంజాయి తక్కువ ధరక్కొని తమిళనాడుకు చేర్చడం జరుగుతుందని అక్కడ మరొక వ్యక్తి ఈ గంజాయిని అధిక ధరకు విక్రయించడం జరుగుతుందని వివరించినట్లు తెలిపారు. దీంతో పట్టుబడ్డ తమిళనాడుకు చెందిన లారీ డ్రైవర్ తంగయ్య పై కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్ కు పంపించినట్లు సీఐ తెలిపారు.పరారీలో ఉన్న మరో ఇద్దరు వ్యక్తులను త్వరలో అరెస్ట్ చేస్తామన్నారు. గంజాయి రవాణాను చాకచక్యంగా నిఘా ఉంచి పట్టుకున్న పెద్దాపురం డి.ఎస్.పి ఎం. మురళీ మోహన్, ఎస్ బి డి.ఎస్.పి ఎం. అంబికా ప్రసాద్,జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. సూర్య అప్పారావు,జగ్గంపేట సబ్-ఇన్స్పెక్టర్ సిహెచ్. విధ్యా సాగర్ వారి బృందాన్ని ఎస్పి రవీంద్రనాథ్ బాబు అభినందించారు.

## అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న మూడవ సిమెంట్ కంపెనీగా గుర్తింపు పొందిన దాల్మియా భారత్





కడప, ప్రజాపాలన ప్రతినిధి 27 ఫిబ్రవరి 2023:లి సుప్రసిద్ధ భారతీయ సిమెంట్ కంపెనీ, దాల్మియా భారత్ లిమిటెడ్, 6వ ఎడిషన్ ఇండియన్ సిమెంట్ రివ్యూ అవార్డులు 2022-23 వద్ద భారీ విభాగంలో 'అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న మూడవ సిమెంట్ కంపెనీ'గా అవార్డు పొందింది. దాల్మియా సిమెంట్ (భారత్) లిమిటెడ్ యూనిట్ హెడ్ శ్రీ ముకేష్ సిన్హా, కంపెనీ తరపున ఈ అవార్డును ఫస్ట్ కనస్ట్రక్షన్ కౌన్సిల్ వ్యవస్థాపకులు మరియు అధ్యక్షులు శ్రీ ప్రతాప్ పదోద్ మరియు ఏసీసీ మాజీ మేనేజింగ్ డైరెక్టర్ సుమిత్ బెనర్జీ చేతుల మీదుగా అందుకున్నారు. ఆరవ ఇండియన్ సిమెంట్ రివ్యూ అవార్డులను ఫస్ట్ కన్స్ట్రక్షన్ కౌన్సిల్ మరియు ఇండియా సిమెంట్ రివ్యూ పబ్లికేషన్ అందించింది. ఈ అవార్డు వేడుక హైదరాబాద్లో జరిగిన 13వ సిమెంట్ ఎక్స్పో 2023 మరియు 8వ ఇండియన్ సిమెంట్ రివ్యూ కాన్ఫరెన్స్ 2023 లో భాగంగా నిర్వహించారు.ఈ అవార్డు అందుకున్న సందర్భంగా డీసీబీఎల్, కడప యూనిట్ హెడ్ శ్రీ ముకేష్ సిన్హా మాట్లాడుతూ "దాల్మియా భారత్ వద్ద , పర్యావరణ అనుకూల ప్రక్రియలతో పాటుగా నిర్వహణ మరియు కార్యకలాపాల శ్రేష్టత వంటివి మా వృద్ధి కథలో అత్యంత కీలక పాత్ర పోషిస్తుంటాయి. ఈ గుర్తింపును నేడు మేము పొందడం పట్ల సంతోషంగా ఉన్నాము. ఈ అవార్డు మాకు స్ఫూర్తిదాయకంగా ఉండటంతో పాటుగా మా లక్ష్యాలను చేరుకోవడంలో మా ప్రయత్నాలకు స్ఫూర్తి కలిగిస్తూనే నూతన బెంచ్మార్క్ను సృష్టించనుంది"అని అన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయాలి: ఎమ్మెల్యే గ్రంధి



భీమవరం, ఫిబ్రవరి 27 (ప్రజాపాలన ప్రతినిధి) :ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయాలని పట్టణ జేసిఎ కన్వీనర్లకు శాసనసభ్యులు గ్రంధిశ్రీనివాస్ సూచించారు. సోమవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో జేసిఎ కన్వీనర్లతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను కన్వీనర్లు వార్డుల వారీగా పార్టీ శ్రేణులతో కలిసి తెలుసుకోవాలని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికలలో ఇచ్చిన హామీలలో 98 శాతానికి పైగా అమలు చేయడం జరిగిందని ప్రతి కుటుంబం ఆర్థికంగా బలోపేతం కావాలనే లక్ష్యంతో నవరత్న పథకాలను అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. అర్హులై ఉండి ఎవరికైనా సంక్షేమ పథకాలు అందకపోతే అవి ఎందువల్ల అందడంలేదనే దానిపై క్షేత్రస్థాయిలో పరిశీలించాలని అన్నారు. పట్టణంలో అభివృద్ధి పనులను పెద్ద ఎత్తున చేయడం జరిగిందని మిగిలిన పనులను కూడా చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా భీమవరం జిల్లా కేంద్రం కావడంతో పట్టణాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పనితీరును, పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రజల వద్దకు వెళ్లి తెలియజేయాలని. గత మూడున్నర ఏళ్లుగా పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. పట్టణంలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు ఇప్పటికే అండర్ టన్నెళ్ళను నిర్మించడం జరిగిందని ఉండి రైల్వేగేటు వద్ద, నరసింహపురం రైల్వేగేటు వద్ద, బైపాస్ రోడ్డు రైల్వేగేటు వద్ద అండర్ టన్నెళ్ళను నిర్మించేందుకు తనవంతు ప్రయత్నం చేస్తున్నానని వెల్లడించారు. పట్టణ అభివృద్ధి కోసం నూతనంగా మాస్టర్ ప్లాన్ ను కూడా సిద్ధంచేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు అభివృద్ధి పరంగా ఇంకా ఎక్కడైనా సమస్యలు ఎదుర్కొంటుంటే వాటిని తెలుసుకొని తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ కన్వీనర్లకు సూచించారు. ఈ సమావేశంలో వన్ టౌన్ కన్వీనర్ నల్లం రాంబాబు, టూ టౌన్ కన్వీనర్ గాదిరాజు సుబ్రహ్మణ్యం రాజు (తాతరాజు), త్రీ టౌన్ కన్వీనర్ చెల్లబోయిన సూర్యప్రకాశరావు, తోట భోగయ్యలు పాల్గొన్నారు.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
మంగళవారం 28, ఫిబ్రవరి 2023

# అనవసరమైన దీర్ఘాలు ఎందుకు?

మాట్లాడింది మాట్లాడినట్టు ధ్వనులను యథా తథంగా అక్షరాల్లో పెట్టగలిగిన అవకాశం ఎక్కువగా ఉన్న భాషగా తెలుగు ఇతర భాష లకన్న విశిష్టమైనది. కొన్ని ఇతర భాషా పదాల ధ్వనులను అక్షరీకరించడంలో సమస్య ఉన్నప్పటికీ, దాదాపుగా మానవ కంఠధ్వనులన్నిటికీ అక్షరాలున్న భాష తెలుగు. కొన్ని యూర పియన్ భాషల లాగ ఒకటి రాసి మరొకటి పలకవలసిన అవసరం మనకు దాదాపుగా లేదు. మన భాషా పదాల, లేదా అరువు తెచ్చుకున్న సంస్కృత భాషా పదాల ధ్వనిని అక్షరాలలోకి అనువదించడం వరకూ మనకు సమస్య లేదు. కాని ఇతర భాషా పదాలను తెలుగు అక్షరాల్లో రాస్తున్న ప్పుడు ఆ భాషా వ్యవహర్తల ఉచ్చారణకు తగినట్టుగా కచ్చితంగా రాస్తున్నామా, అనవసరమైన వర్ణాలు రాస్తున్నామా, ఆ భాషా పదాల ధ్వనులను యథాతథంగా పాటిస్తున్నామా అనే సమస్యల గురించి ఆలోచిస్తే చిత్రమైన సందర్భాలు కనబడతాయి. చాలమంది తెలుగువాళ్లు, పండితులు, మేధావులు, విద్యా వంతులతో సహా, ఇతర భాషల పదాలను ఆయా భాషా వ్యవహర్తల ఉచ్చారణ కన్న భిన్నంగా రాస్తున్నారు. నిజానికి ఏ భాషా పదానికైనా ఆ భాషల నిఘంటువులలో ఫొనెటిక్స్ రూపంలో ఉచ్చారణ సూచనలుంటాయి. లేదా, ఆ భాష మాతృభాష అయినవారినుంచి ఆ ఉచ్చారణ తెలుసుకోవచ్చు. ఇంటర్నెట్ యుగంలో ఏ భాషా పదానికైనా ఉచ్చారణ ఏమిటో ధ్వని రూపంలోనే తెలుసుకునే అదనపు సాంకేతిక అవకాశం కూడా వచ్చింది. కాని ఇప్పటికీ తెలుగులో పర భాషా పదాల వర్ణక్రమం పొరపాట్లతోనే ఉంటున్నది. పరభాషా పదాలను ఎక్కువగా ఇంగ్లిష్ వర్ణక్రమం ద్వారానే తెలుసుకుంటున్నాం గనుక ఇంగ్లిష్ ధ్వనులకూ అక్షరాలకూ ఉండే వ్యత్యాసం మన రాతలో యథాతథంగా రావడం ఒక ప్రధాన సమస్య. దీనికి అత్యంత ప్రాథమికమైన, సాధారణ మైన ఉదాహరణ చెప్పుకోవాలంటే ఉచ్చారణ ప్రకారం ఇంగ్లిష్, బ్రిటిష్ అని రాయవలసిన పదాలను తెలుగులో ఇంగ్లీష్ (లేదా ఇంగ్లీషు), బ్రిటీష్ (బ్రిటీషు) అని మధ్య అక్షరానికి అనవసర మైన, లేని దీర్ఘం తగిలించడం ఆధునిక తెలుగు సాహిత్యం, పత్రికా భాష మొత్తంలోనూ వంశ పారంపర్యంగా సాగిపోతున్నది. హలంతాలుగా ఉన్న పదాలను అజంతా లుగా మార్చుకోవడం భాషా సంప్ర దాయం ప్రకారం అంగీకారయోగ్యమే కావచ్చు. కాని పదం మధ్యలోని అక్షరాలను మార్చడం ఎందుకు? బహుశా దీనికి మూలం ఉచ్చా రణ–అక్షరీకరణలో ఇంగ్లిష్‌కూ తెలుగుకూ ఉన్న తేడా కావచ్చు. ఇంగ్లిష్ భాషలో అచ్చు ధ్వనులన్నిటినీ రాయ డానికీ ఐదు అక్షరాలు మాత్రమే ఉండగా, తెలుగులో మనకు పన్నెండు అచ్చులు ఉన్నాయి. ఐదు అచ్చు ధ్వనులకు హ్రస్వమూ దీర్ఘమూ ఉన్నాయి, రెండు అచ్చులు కలిసిన ధ్వనికి కూడ అక్షరాలున్నాయి. కనుక ఇంగ్లిష్ పదంలో ఒక అచ్చు ఉప యోగించి ఉంటే అది హ్రస్వంగా పలకాలా, దీర్ఘంగా పలకాలా మనకు సమస్య వస్తుంది. ఆ భాషా వ్యవహర్తల ఉచ్చారణ వింటే తప్ప లేదా డిక్షనరీలో ఫొనెటిక్స్ చూస్తే తప్ప తేల్చు కోలేం. అందువల్ల ఇంగ్లిష్ అనే మాటలో మధ్యలో ఉన్న 'ఐ' అనే అచ్చును 'ఇ' (గుడి)గా పలకాలా, 'ఈ' (గుడిదీర్ఘం)గా పలకాలా అనే సందేహం రావచ్చు. చాల తొలిరోజుల్లో, బహుశా రెండు మూడు వందల ఏళ్ల కింద పొరపాటున దాన్ని దీర్ఘంగా రాసి ఉండవచ్చు. ఫొనెటిక్ ఉచ్చారణను సూచించే ప్రామాణిక నిఘంటువులు వచ్చిన తర్వాతనైనా ఆ తప్పు సవరించుకుని ఉండవలసింది. ఆ తర్వాత ఇంగ్లిష్ విద్యా శిక్షణల క్రమంలోనో, అంతర్జాతీయ సంబంధాలు పెరిగి ఇంగ్లిష్ భాషా వ్యవహర్తలతో సంపర్కం పెరిగిన తర్వాతనో, ఇంటర్నెట్ మీద ఉచ్చారణ వినే అవకాశం వచ్చిన తర్వాతనో ఆయా కాలాల్లో దాన్ని సవరించుకుని ఉండవలసింది. కాని ఆ పని జరగలేదు. అంతకన్న విచిత్రమైన స్థితి 'బ్రిటిష్' అనే మాటది. ఇందులో మొదటి అక్షరంలోనూ, రెండో అక్షరంలోనూ ఇంగ్లిష్ అచ్చు 'ఐ' ఉంది. అటువంటి ఒకే పదంలోని ఒకే రకమైన అచ్చును తెలుగులో రాస్తున్న ప్పుడు మొదటిదాన్ని హ్రస్వంగా, రెండోదాన్ని దీర్ఘంగా రాయాలని అనిపించిన మొదటివారు ఎవరో, అదే ఎట్లా విస్తృత ప్రచారంలోకి వచ్చి, ఇవాళ 'బ్రిటీష్' అనేదే రూఢ్యంగా మారిపోయిందో చరిత్ర తవ్వి తీయవలసిందే. అలాగే 'ఫొటో'లో హ్రస్వంగా ఉండవలసిన 'ఫొ'ను 'ఫో' అని దీర్ఘం చేయడం, కమిషన్‌లో హ్రస్వపు 'మి' రాయ వలసిన చోట 'మీ' అనే దీర్ఘం రాయడం వంటి పొరపాటు అచ్చు అక్షరక్రమాలు కొన్నిడజన్ల పదాల విషయంలో యథా విధిగా జరిగిపోతున్నాయి. పరభాషా పదాన్ని మన అక్షరాల్లో రాసేటప్పుడు దాని ఉచ్చారణ ఏమిటో ఒక్కసారి నిఘం టువులో ఫొనెటిక్స్‌లో చూస్తే ఈ సమస్య ఉండదు. ఇదంతా అచ్చుల హ్రస్వ దీర్ఘాల సమస్య మాత్రమే కాదు, హల్లుల సమస్య కూడ. ఇంగ్లిష్ లోనే చూస్తే ఒక్క 'డి' తోనే మన డ, థ, ద, ధ ధ్వనులు, ఒక్క 'టి' తోనే ట, ఠ, ద, థ ధ్వనులు రాయవలసి వస్తుంది. పక్కన 'ఎచ్' కలిపి మహా ప్రాణం చేయడానికి ప్రయత్నిస్తున్నాం గాని ప్రామాణిక వినియోగం ఇంకా కుదరలేదు. అలాగే, ఇంగ్లిష్‌లో, ఇతర యూరపియన్ భాషల్లో హల్లుల రాతకూ ఉచ్చారణకూ తేడా ఉంది. కొన్ని భాషల్లో కొన్ని అక్షరాలు కొన్ని సందర్భాలలో ధ్వనికీ లిపికీ ఊహించలేనంత తేడా సంతరించుకున్నాయి. 'ఆక్సెస్', 'ఆక్సెప్ట్' అనే అందరికీ తెలిసిన ఇంగ్లిష్ మాటలో పక్కపక్కనే ఉన్న రెండు 'సి'లలో ఒకటి 'క'గానూ, మరొకటి 'స' గానూ పలుకుతాయి. ఇవి ఎక్కువగా వాడకంలో చారిత్రికంగా రూపొందినవే గనుక, సూత్రబద్ధమైన వివరణ ఏమీ లేదు గనుక, ఆ భాషా వ్యవహర్తల ఉచ్చారణ వినడం, ఫొనెటిక్స్ తెలుసుకోవడం, ఇంటర్నెట్‌లో వినడం తప్ప సవరించుకోవడానికి మరొక మార్గం లేదు. భాషలోని సాధారణ పదాలు అలా ఉంచి, నామవాచకాలను తప్పుగా రాయడం మరింత పెద్ద సమస్య. భావనల పేర్లు, వస్తువులు పేర్లు ఎంత తారుమారు చేసినా అవి వచ్చి పోట్లాడవు. కాని మనుషుల పేర్లు వారి వారి సొంతం. పేర్లు ఆయా సంస్కృతుల చారిత్రక సంప్రదాయంలో రూపొంది ఉంటాయి. ఎవరి పేరునైనా మార్చడానికి, అందులోని అక్షరాలను వంకర టింకర చేసి తమ ఇష్టం వచ్చినట్టు పలకడానికి మరొకరికి హక్కు లేదు. కాని పరభాషా నామవాచకాలను ఇంగ్లిష్ వర్ణక్రమం ద్వారా నేర్చుకుంటున్న తెలుగువాళ్లం, ఆ ఇంగ్లిష్ వర్ణక్రమాన్నే మన ఉచ్చారణలోకి అనువదించుకుని అలాగే రాస్తున్నాం. ఆయాభాషలలో ఆ వర్ణక్రమంలో కొన్ని వర్ణాల ఉచ్చారణ వేరుగా ఉండడమో, అసలు ఉచ్చరించకపోవడమో కొన్ని సందర్భాలలో జరుగుతుంది గనుక తెలుగులో రాసిన ఆ పేర్లు వాటి సొంతదారులు, ఆ భాషా వ్యవహర్తలు గుర్తు పట్టలేనంతగా మారిపోతున్నాయి. ఉదాహరణకు సాల్వడార్ అలెండీ అని తెలుగులో సుప్రసిద్ధమైన చిలే మాజీ అధ్య క్షుడి పేరు మనం రాసుకుంటున్నట్టుగా పలికితే లాటిన్ అమెరికాలో ఎవరూ గుర్తించలేరు. ఆయన పేరు వాళ్ల ఉచ్చారణలో సల్వదోర్ అయెందె. అలాగే ఆగస్టో పినోచెట్ కాదు, పినోషె. సైమన్ డి బవర్ కాదు, సిమొఉ ద బువా, మారియో వార్గాస్ లోసా కాదు యోసా. విక్టర్ జారా కాదు, యారా. ఒట్టొ రెనె కాస్టిలో కాదు కస్తియో. రోమేన్ రోలాండ్ కాదు రోమా రోలా... అలా వందలాది. స్థూలమైన కొన్ని సూచనలు చెప్పాలంటే ఫ్రెంచి నామ వాచకాల్లో, అసలు పదాల్లోనే చివరి ఒకటి రెండు అక్షరాలు సాధారణంగా ఉచ్చారణలో లోపిస్తాయి. స్పానిష్ నామవాచ కాల్లో, పదాల్లో పక్కపక్కన రెండు 'ఎల్'లు వచ్చినప్పుడు అది 'య'గా పలుకుతుంది.

# తెలుగు వారి బ్రౌన్ శాస్త్రి.. జానుమద్ది



తెలుగు నేలలో చెప్పుకోదగ్గ సాహితీ శ్రేష్ఠులెందరో వున్నారు. వారిలో కొందరు సాహిత్యంతో, మరికొందరు సాహిత్య సమాజంతో మమేకమైన వారు. మొదటి వారు సాహిత్యం, రచనల తో అనునిత్యం సంబంధం కలిగి వారితో జీవించడం, మరో రకం కవులు సాహిత్యాన్ని సమాజంతో ముడివేసుకుని జీవించేవారు. ఈ రెండొకోవకు చెందినవారే మనమిప్పుడు స్మరించుకునే ప్రముఖ సాహితీ వేత్త జానుమద్ది హనుమత్శాస్త్రి గారు. అనంతపురం జిల్లా అంటేనే నేడది కరువు ప్రాంతంగా ముద్రపడింది. ఇందుకు ప్రకృతి శాపం ఒక కారణం అయితే, రెండోది పాలకుల నిర్లక్ష్యం లేదా వైఫల్యం మరో కారణం. కానీ తెలుగు రాష్ట్రాలలో సాహిత్యం, కళలు, సమాజ సేవలలో ప్రత్యేక గుర్తింపు, గౌరవ స్థానం పొందినది. ఇక జానుమద్ది వారి జన్మస్థలం అనంతపురం జిల్లా రాయదుర్గం అయితే, ఇది జిల్లాలో మరీ వెనుక బడిన ప్రాంతం. ఇలాంటి చరిత్ర కలిగిన జిల్లాలో సదా స్మరణీయ పండితునిగా ఖ్యాతి దక్కించుకున్న జానుమద్ది వారు జాతక రీత్యా పుట్టింది 1925 అక్టోబర్ నెల 20 తారీఖున. అనంతపురం జిల్లా రాయదుర్గం వీరి జన్మ స్థలం. వీరి తల్లిదండ్రులు శ్రీమతి జానకమ్మ, సుబ్రహ్మణ్యశాస్త్రి గారు. రాయదుర్గం జిల్లా బోర్డు హై స్కూల్ లో ఎస్ ఎస్ యల్ సి వరకు చదువుకుంటూనే, ప్రైవేట్ గా బి.ఏ, బిఈడి పూర్తి చేశాడు. తనలో వున్న పట్టుదలతో తెలుగు ఇంగ్లీష్ భాషలలో మంచి పట్టు సాధించాడు. అలాగే తెలుగు ఆంగ్ల భాషలలో ఏం.ఏ పట్టా సాధించాడు. జానుమద్ది శాస్త్రి గారు కథా రచయిత గానే కాకుండా వివిధ పత్రికలకు 2500 పైగా వ్యాసాలు, 16 గ్రంధాలు వ్రాసారు. సి. పి. బ్రౌన్ మీద పరిశోధన చేశారు. తెలుగునాట బహుముఖ సాహితీ వేత్త, విశ్వంభర గ్రంథకర్త, డా. సి. నారాయణ రెడ్డి గారిచే" బ్రౌన్ శాస్త్రి" గా గౌరవించ బడ్డారు. కడప పట్టణంలో 'సి. పి. బ్రౌన్ స్మారక గ్రంథాలయం' నెలకొల్పి, నిరంతరం శ్రమించి ఎన్నో సాహితీ కార్యక్రమాల ద్వారా ఎందరో సాహితీ ప్రముఖులను ఆహ్వానించారు. జానుమద్ది వారు, బళ్ళారి లోని ప్రభుత్వపాఠశాల లో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయునిగా తన ఉద్యోగ ప్రస్థానం ఆరంభించాడు.

సాహితీ సేవలు :

కడప లో సి.పి.బ్రౌన్ స్మారక గ్రంథాలయ ట్రస్టును నెలకొల్పి, కార్యదర్శిగా వుంటూ అహర్నిశలూ శ్రమించి, 10 లక్షల రూపాయల విరాళాలు సేకరించాడు. ఈ కేంద్రానికి 15 వేల గ్రంథాలను శాస్త్రి సేకరించి, బ్రౌన్ ద్విశతి మహొత్సవాలను ఘనంగా నిర్వహించాడు. 'బ్రౌన్ శాస్త్రి'గా పేరు గడించాడు. 'కడపజిల్లా రచయితల సంఘం' 1973లో స్థాపించి 20ఏళ్లు కార్యదర్శిగా పనిచేశాడు. రాష్ట్రంలోని సుప్రసిద్ధ రచయితలను కడపజిల్లాకు పరిచయం చేశారు, బెజవాడ గోపాలరెడ్డి, ఆరుద్ర, దాశరథి, కుందుర్తి, పురిపండా అప్పలస్వామి, శ్రీశ్రీ, సి.నా.రె., దేవులపల్లి రామానుజరావు, దివాకర్ల వెంకటావధాని వంటి రచయితలను, కడపజిల్లాకు ఆహ్వానించి, పరిచయం చేశారు, చక్కని కార్యక్రమాలను ఏర్పాటు చేశాడు.

ప్రముఖ గ్రంథరచనలు :

మా సీమకవులు నాట్యకళాప్రపూర్ణ బళ్ళారి రాఘవ (జీవిత చరిత్ర) కస్తూరి కన్నడ సాహిత్య సౌరభం 2కడప సంస్కృతి– దర్శనీయ స్థలాలురసవద్ఘట్టాలు, మన దేవతలుభారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జీవిత చరిత్ర, సి.పి.బ్రౌన్ చరిత్ర, మొండి గోడలనుంచి మహా సౌధం దాకా, విదురుడు, త్యాగమూర్తులుమనిషీ నీకు అసాధ్యమేదీ, ఎందరో మహానుభావులు, భారత మహిళ, శంకరంబాడి సుందరాచారి.

పురస్కారాలు, సత్కారాలు అనేక అవార్డులు లభించాయి. పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వారి గౌరవ డాక్టరేటు లోకనాయక్ ఫౌండేషన్ సాహితీపురస్కారం (2011) గుంటూరులో అయ్యంకి వెంకటరమణయ్య అవార్డు అనంతపురం లలిత కళా పరిషత్ అవార్డు ధర్మవరం కళాజ్యోతి వారి సిరిసి ఆంజనేయులు అవార్డు కడప సవేరా ఆర్ట్స్ వారి సాహితీ ప్రపూర్ణ అవార్డు మదనపల్లి భరతముని కళారత్న అవార్డు తెలుగు విశ్వవిద్యాలయ ప్రతిభా పురస్కారంబెంగళూరులో అఖిల భారత గ్రంథాలయ మహాసభ పురస్కారం. ఉడిపి పెజావరు పీఠాధిపతిచే 'ధార్మికరత్న' బిరుదు, మొదలైనవి,

మరణం :

కడప రిమ్స్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ 2014 ఫిబ్రవరి 28 న తుది శ్వాస విడిచారు. 'అందరికి జానుమద్ది, ఎందరికో జ్ఞానమద్ది' యని, 'బ్రౌను గ్రంథాలయ భవనమునకు తానే నిలువెత్తు ద్వారమై నిలిచేనని ' ప్రశంసలు అందుకున్న మహొన్నత సాహితీ వేత్త, ఎందరికో స్ఫూర్తి ప్రదాత జానుమద్ది వారు. వీరి సాహితీ సేవలు సదా స్మరణీయం. ఈరోజు జానుమద్ది హనుమత్ శాస్త్రి గారి వర్ధంతి సందర్భంగా వారికివే అక్షర నివాళులు!

**దాసన్నగారి కృష్ణమూర్తి**
**అనంతపురము**

# సంక్షోభంలో రాష్ట్ర చక్కెర పరిశ్రమ



రాష్ట్రంలో చెరకు పరిశ్రమ సంక్షోభంలో వుంది. ఉన్న 29 చక్కెర కర్మాగారాల్లో 24 మూతపడ్డాయి. 2022–23 చెరకు క్రషింగ్ సీజన్ నాటికి ఐదు ఫ్యాక్టరీలు మాత్రమే క్రషింగ్ చేస్తున్నాయి. సంకిలిలో ప్యారీ, చోడవరంలో కోఆపరేటివ్ ఫ్యాక్టరీ, తాడువాయిలో ఆంధ్రా షుగర్స్ ఫ్యాక్టరీ, ఉయ్యూరులో కెసిపి కర్మాగారం, తిరుపతిలో ఎస్ఎన్జె ఫ్యాక్టరీలు నడుస్తున్నాయి. వీటికి కూడా స్థాపిత సామర్థ్యానికి సరిపడా చెరకు పంట జోన్ ఏరియాల్లో లేదు. తగినంత చెరకు లేకపోవడం వల్ల వచ్చే క్రషింగ్ సీజన్ నాటికి ప్రస్తుతం నడుస్తున్న ఫ్యాక్టరీల్లో మరికొన్ని మూతపడే అవకాశం ఉంది. ఒకప్పుడు రాష్ట్రంలో రైతులు 5.5 లక్షల ఎకరాల్లో చెరకు పంటను సాగు చేసేవారు. ప్రస్తుతం సాగు విస్తీర్ణం 1.5 లక్షల ఎకరాలకు తగ్గిపోయింది. అనకాపల్లి, విజయనగరం, చిత్తూరు వంటి జిల్లాల్లో బెల్లం తయారీ కోసం అక్కడ కొంత వరకు సాగు ఉన్నా...చక్కెర ఫ్యాక్టరీలపై ఆధారపడే ప్రాంతాల్లో మాత్రం చెరకు పంటను వదులుకొని ఇతర పంటలకు రైతులు మళ్లిపోతున్నారు.

**చెరకు బకాయిల చెల్లింపు సమస్య**

చెరకు ఏడాది కాలం పంట. విత్తనం వేసిన నాటి నుంచి పెట్టిన మదుపులు తిరిగి రాబట్టుకోవడానికి రైతు ఏడాది ఆగాలి. అప్పుడు ఫ్యాక్టరీలకు చెరకు సరఫరా చేసిన తరువాత కూడా డబ్బులు సకాలంలో రాక, రైతులు ఇక్కట్లు పడుతున్నారు. 'షుగర్ కంట్రోల్ యాక్టు–1966' ప్రకారం రైతులు ఫ్యాక్టరీకి చెరకు సరఫరా చేసిన 14 రోజులలోగా డబ్బులు చెల్లించాలి. అలా చెల్లించకపోతే ఆలస్యమైన కాలానికి 15 శాతం వడ్డీ కలిపి చెల్లించాలని చట్టంలో ఉన్నా మిల్లు యాజమాన్యాలు చట్టాన్ని లెక్కచేయడం లేదు. చట్టాన్ని అమలు చేయాల్సిన ప్రభుత్వం ఆ పని చేయలేదు. ఏ సీజన్‌కు డబ్బులు ఆ సీజన్‌లో క్లియర్ చేయకుండా రెండు మూడు సంవత్సరాల తరబడి బకాయిలు చెల్లించకుండా రైతులను తిప్పుతున్న ఫ్యాక్టరీలు రాష్ట్రంలో అనేకం ఉన్నాయి. పైగా బకాయిల కోసం ఆందోళనలు చేసిన చెరకు రైతులపైన పోలీసులను ఉసిగొలిపి కేసులు పెట్టిన ఉదంతాలు రాష్ట్రంలో ఉన్నాయి. బొబ్బిలిలో ఎస్‌సిఎస్ షుగర్ ఫ్యాక్టరీ పరిధిలో 90 మంది రైతులపై పోలీసు కేసులు పెట్టి కోర్టుల చుట్టూ తిప్పుతున్నారు. ఇందులో 45 మంది మహిళా రైతులు. తిరుపతిలో మయూరా షుగర్ ఫ్యాక్టరీ, చిత్తూరు లోని నేతమ్ షుగర్ ఫ్యాక్టరీ పరిధిలో నేటికీ రూ.60 కోట్లు చెరకు బకాయిలు గత మూడేళ్లగా కొనసాగుతున్నాయి. అక్కడ కూడా ఆందోళన చేసిన రైతులపై ప్రభుత్వం కేసులు పెట్టి వేధిస్తోంది. డబ్బులు చెల్లించని యాజమాన్యాలను వెనకేసుకొస్తూ షుగర్ కంట్రోల్ యాక్టును ప్రభుత్వమే నీరుగారుస్తోంది.

**రాష్ట్ర సలహా ధర లేదు**

కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది టన్ను చెరకుకు ఎఫ్ఆర్‌పి (ఫెయిర్ అండ్ రెమ్యూనరేటివ్ ప్రైస్) రూ. 3,050 ప్రకటించింది. ఈసారి కూడా స్వామినాథన్ సిఫార్సులను పరిగణనలోకి తీసుకోలేదు. ఎఫ్ఆర్‌పి కి రాష్ట్ర ప్రభుత్వాలు అదనంగా 'రాష్ట్ర సలహా ధర' (ఎస్.ఎ.పి) ప్రకటించి రైతులను ప్రోత్సహిస్తున్నాయి. మన రాష్ట్రంలో కూడా 2002 సంవత్సరం వరకు ఎస్.ఎ.పి విధానం ఉండేది. చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఎస్.ఎ.పి ని రద్దు చేసింది. ఆ తరువాత దాన్ని పునరుద్ధరిస్తానన్న వై.ఎస్ రాజశేఖరరెడ్డి గాని, ఆ తరువాత వచ్చిన ముఖ్యమంత్రి గాని ఎవ్వరూ ఆ పని చేయలేదు. మన రాష్ట్రం మినహా దేశంలో చెరకు పండిస్తున్న అన్ని రాష్ట్రాల్లోనూ ఎస్.ఎ.పి ఇస్తున్నారు. కేంద్రం ప్రకటించిన ఎఫ్.ఆర్.పి, రాష్ట్ర సలహా ధర (ఎస్.ఎ.పి)తో కలిపి టన్ను చెరకుకు హర్యానాలో రూ. 3,662, పంజాబ్‌లో రూ. 3,874 ఇస్తున్నారు. తమిళనాడులో ఎస్.ఎ.పి రూ. 200 ఇస్తున్నారు. కర్ణాటకలో చెరకు కటింగ్, రవాణా ఖర్చులు ఫ్యాక్టరీ యాజమాన్యాలే చెల్లిస్తున్నాయి. ఇతర రాష్ట్రాల చెరకు రైతులతో పోల్చితే మన రైతులు టన్నుకు రూ.1000 నష్టపోతున్నారు.

**నూతన చెరకు వంగడాల కొరత**

కేంద్రం ప్రకటించిన ఎఫ్.ఆర్.పి ధర రూ.3,050 చెల్లించడానికి పంచదార 10.25 శాతం రికవరీకి ముడిపెట్టింది. గత సంవత్సరం మన రాష్ట్రంలో షుగర్ ఫ్యాక్టరీల సగటు రికవరీ 9.5 శాతంగా ఉంది. రికవరీ తగ్గిన పాయింట్ల నిష్పత్తిలో ఎఫ్.ఆర్.సిలో కోతపెట్టి ప్రస్తుత సీజన్‌లో టన్నుకు రూ.2,750 యావరేజిగా రాష్ట్రంలో చెల్లిస్తున్నారు. అంటే రాష్ట్రంలో కనీసం ఎఫ్.ఆర్.పి ధర కూడా చెరకు రైతులు పొందలేకపోతున్నారు. ఉత్తరాది రాష్ట్రాల్లో 13–11.5 శాతం రికవరీ సాధిస్తున్నారు. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా నూతన చెరకు వంగడాలను అభివృద్ధి పరిచి రైతాంగానికి అందిస్తూ రికవరీలను సాధిస్తున్నారు. మన రాష్ట్రంలో ఆ ప్రయత్నం కొరవడింది. రైతుకు టన్నేజీ, రికవరీ ఇచ్చే నూతన వంగడాలను అందించడంలో వెనుకబడిపోతున్నాము.

**చక్కెర పరిశ్రమ పాలసీ ఏది?**

లక్షల మంది రైతులు, వేల మంది కార్మికులకు ఉపాధిని, ప్రభుత్వానికి ఆదాయాన్ని సమకూర్చే చక్కెర పరిశ్రమ సంక్షోభంలో కూరుకుపోతున్నా రాష్ట్ర ప్రభుత్వం స్పందించడంలేదు. ఎన్నికలకు ముందు చేసిన పాదయాత్రలో.. కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలను పునరుద్ధరిస్తానని వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి వాగ్దానం చేశారు. తీరా ముఖ్యమంత్రి అయిన తరువాత ఫ్యాక్టరీల పరిస్థితిపై రెండు సమీక్షా సమావేశాలు నిర్వహించారు. నిపుణులు, మంత్రులతో రెండు కమిటీలు వేశారు. వారు రిపోర్టులు ఇచ్చినా వాటిని బయటపెట్టలేదు. రాష్ట్రంలో వున్న 9 కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలలో (చోడవరం మినహా) 8 షుగర్ ఫ్యాక్టరీలు మూతపడ్డాయి. ఇందులో 6 ఫ్యాక్టరీలను పునరుద్ధరించే ఆలోచనతో రిపోర్టులు తెప్పించుకున్నారు. ముందుగా శ్రీవెంకటేశ్వర, కడప, అనకాపల్లి ఫ్యాక్టరీలను పునరుద్ధరిస్తామంటూనే 6 ఫ్యాక్టరీలకు లిక్విడేట్ ప్రకటించి రైతుల ఆశలపై నీళ్లు చల్లారు.

రాష్ట్రంలో ప్రధానమైన చెరకు పంట కనుమరుగు కాకుండా కాపాడుకోవాలి. ఉపాధి, ఆదాయ వనరుగా ఉన్న చెరకు పరిశ్రమను రాష్ట్రంలో అభివృద్ధి పరుచుకోవాలి. సరైన చక్కెర పరిశ్రమ విధానాన్ని రూపొందించి అమలు చేయాలి. అందుకు రైతులు, కార్మికులు ఫ్యాక్టరీల వారీగా సంఘటితమై రాష్ట్ర స్థాయి ఉద్యమం చేసి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడమే మార్గం.

## ఒకటవ వార్డులో టిడిపి ఎన్నికల ప్రచారం



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి ఫిబ్రవరి 27 :పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న వేపాడ చిరంజీవి రావు తరపున ఒకటో వార్డులో 7వ క్లస్టర్ ఇంచార్జ్ మరియు విశాఖ పార్లమెంటరీ సెక్రెటరీ పిట్ట సురేష్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం జరిగింది. స్థానికంగా ఉన్న వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల, కళాశాలల ఉపాధ్యాయులను కలిసి విద్యావంతులైన చిరంజీవి రావు గారిని ఎమ్మెల్సీ అభ్యర్థిగా గెలిపించుకున్నట్లయితే ఉపాధ్యాయుల సమస్యల సాధనకు, హక్కుల పరిరక్షణకు పెద్దల సభలో మీ తరుపున వినిపించడానికి సరైన వ్యక్తి అని తెలియజేస్తూ వారి ఓటును చిరంజీవి రావు గారికి వేసి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని గెలిపించమని కోరారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్చార్జిలు తమ్మిన సూరిబాబు, వానపల్లి సత్య, చిలక నర్సింగరావు, పార్టీ నాయకులు మద్దుల దేవుళ్ళు, బడిగంటి నీలకంఠం, జగన్నాథ గణేష్, పిట్ట వెంకట్రావు, గరే సదానంద, చోడిపిల్లి సాయికుమార్, జోగ సన్యాసిరావు, చేట్ల రమణ,మద్దిల సుబ్బారావు, తాటిపూడి అప్పలరాజు, దండి వెంకటేష్, బంక ప్రసాద్, మణి, పందిరి నాని, మాజీ సర్పంచ్ చిట్టిబాబు, వుట్టి రమణ, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ నాయకులు ఎన్నికల ప్రచారం



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి ఫిబ్రవరి 27 : విశాఖ జిల్లా భీమిలి నియోజకవర్గం ఆనందపురం మండలం లో వెల్లంకి బిజెపి ఎమ్మెల్సీ పార్టీ కార్యాలయంలం నుండి ప్రారంభమైన ప్రసార కార్యక్రమం. 25-2-2023 ను%శీ%డి 27-2-2023 వరకు ఉత్తరాంధ్ర జోన్ కిసాన్ మోర్చా సోషల్ మీడియా కన్వీనర్ పి.వి.వి.ప్రసాదరావు పట్నాయక్, ఉత్తరాంధ్ర కిసాన్ మోర్చ ఇంచార్జ్ పాకాల పాటి రవి రాజు ఆధ్వర్యంలో వెల్లంకి వేములవలస ఆనందపురం,గ్రామంలో ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఆనందపురం మండలం ఎమ్మెల్సీ 293,294, పోలింగ్ బూత్ లో,పర్యటించారు. ఈ సందర్భంగా గ్రాడ్యుయేట్ ఓటర్లని కలిసి,ఎమ్మెల్సీ అభ్యర్థి,శ్రీ పి.వి.ఎన్. మాధవ్ గారు కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.శ్రీ పి.వి.ఎన్.మాధవ గారు, ఎమ్మెల్సీగా కేంద్ర ప్రభుత్వం సాయంతో ఆయన ఉత్తరాంధ్ర జిల్లాల్లో విశాఖ రైల్వే జోన్ ఏర్పాటుకు,కృషి చేశారని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చనాయకులు పి.సాయి రమేష్,బోర శ్రీను,కె.వి.వి. సూర్య నారాయణ రావు, కె.వి.రమణ, బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## అదనపు తరగతి భవనాల అక్రమ నిర్మాణాలను తక్షణమే నిలిపి వేయాలి: టి.డి.పి. కార్పొరేటర్లు



మచిలీపట్నం టౌన్ : ప్రజాపాలన ఫిబ్రవరి 27 : స్థానిక చిలకల పూడి పాండురంగ ఉన్నత పాటశాల అదనపు తరగతి భవనాల అక్రమ నిర్మాణాలను తక్షణమే నిలిపి వేయాలని, టి.డి.పి. కార్పొరేటర్లు మరకాని సమతా కీర్తి, రాళ్ల కొట్టు రాము, దింటకుర్తి సుధాకర్, డి.అనిత, అన్నం ఆనంద్, టి.డి.పి. నాయకులు, పార్లమెంటరీ పార్టీ ప్రచార కార్యదర్శి పి.వి. ఫణి కుమార్ తదితరులు సోమవారం జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా కి స్పందన లో వినతి పత్రం సమర్పించారు. మున్సిపల్ రోడ్డు ని ఆక్రమించి అక్రమ నిర్మాణాలు జరుపుతున్నట్టు టి.డి.పి. కార్పొరేటర్లు ఆరోపించారు. అదే విధంగా నగరంలో కుక్కల బెడద యెక్కువ అయ్యిందని, రాత్రి, పగలు తేడా లేకుండా వీధి కుక్కలు నగరమంతా సంచారం చేస్తూ ఉండడం వల్ల ప్రతి రోజూ ఏదో ఒక ప్రాంతంలో కుక్క కాటు భాదితులు పెరిగిపోతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు.దోమల బెడద కూడా ఎక్కువయ్యింది అని టి.డి.పి.కార్పొరేటర్లు ఆవేదన వ్యక్తం చేశారు.

## వరం మల్టీప్లెక్స్ ప్రాంగణంలో రక్త దాన శిబిరం



మచిలీపట్నం టౌన్: ప్రజాపాలన ఫిబ్రవరి 27: ఇండియన్ రెడ్ క్రాస్, వరం సివిల్ వర్క్స్ ఆధ్వర్యంలో స్థానిక మాచవరం వద్ద వరం కన్స్ట్రక్షన్ వారి మల్టీ ప్లెక్స్ ఆవరణలో సోమవారం రక్త దాన శిబిరం ఏర్పాటు చేశారు. వరం కన్స్ట్రక్షన్ యాజమాన్యం, రెడ్ క్రాస్ వారు సంయుక్తంగా ఈ రక్త దాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం అని కృష్ణా జిల్లా డి.అర్. ఓ. ఎం.వెంకటేశ్వర్లు అన్నారు. సేవా కార్యక్రమాల్లో వరం కన్స్ట్రక్షన్ యాజమాన్యం పాల్గొనడం అభినందనీయం అని డి.అర్. ఓ. అన్నారు.వరం సివిల్ వర్క్స్ అధినేత జల్దు రామ్ నితీష్ రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడమే గాక స్వయంగా రక్త దానం లో పాల్గొనడం వారిలోని మానవత్వానికి నిదర్శనం అని , డి.అర్. ఓ అన్నారు.ఈ కార్యక్రమంలో జే.వి.ఎస్. సుబ్బా రావు, రెడ్ క్రాస్ సొసైటీ సెక్రెటరీ భవిరి శంకర్ నాథ్, కోశాధికారి రామ్ బాలాజీ,రెడ్ క్రాస్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హనమంతయ్య తదితరులు పాల్గొన్నారు.

# అమలాపురం కలెక్టర్‌రేట్‌లో 213 అర్జీలు



అమలాపురం పిబ్రవరి27 ప్రజాపాలన ప్రతినిధి.:అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని సోమవారం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి విజ్ఞాపన స్వీకరణ కార్యక్రమంలో సుమారు 213 అర్జీలను జిల్లా కలెక్టర్ జిల్లా జాయింట్ కలెక్టర్ ధ్యానచంద్ర డిఆర్ఓ సిహెచ్ సత్తి బాబులు అర్జీదారుల నుండి స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ గ్రామ, మండల, జిల్లా స్థాయిలలో నిర్వహించే స్పందనకు సంబంధిత స్థాయి అర్జీలను ఆయా స్థాయిలలో నిర్వహించే స్పందన కార్యక్రమాలకు తీసుకుని వెళ్లాలని ఆయన స్పష్టం చేశారు జిల్లాస్థాయి లో నిర్వహించే స్పందన కార్యక్రమంలో మండల స్థాయి సమస్యలు వచ్చిన వెంటనే మండల స్థాయి నుండి వీడియో కాన్ఫరెన్స్ మానిటరింగ్ విధానం ద్వారా వెంటనే సంబంధిత అధికారులతో సంప్రదించి అర్జీదారులు ముంగిటే సంప్రదింపులు జరిపి పరిష్కారం కొరకు పలానా అర్జీదారుడు మీ కార్యాలయానికి వస్తారని సమస్యను సంతృప్తి స్థాయిలో పరిష్కరించి పంపాలని ఆదేశించారు. ఎవరి స్థాయిలో వారు సమస్యలు పరిష్కరించడం మూలంగా వ్యయ ప్రయా సలకోర్చి అర్జీదారులు జిల్లా కేంద్రా నికి కావాల్సిన అవసరం ఉండదని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటి వరకు గ్రామ,మండల స్థాయి సమస్యలు జిల్లా స్థాయికి రావడం మూలంగా మరల వాటిని మండల స్థాయికి పంపి పరిష్కార మార్గాలు కోరే పరిస్థితులు ఉండేవని ఆ పరిస్థితులకు చెక్కు పెడుతూ ఎక్కడి సమస్యలు అక్కడే పరి ష్కరించే విధంగా జిల్లా యంత్రాంగం నూతన మానిటరింగ్ ఒరవడిని తీసుకుని వచ్చిందని తద్వారా కిందిస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు జిల్లా యంత్రాంగం అప్రమత్తమై ఉండి. సకాలంలో అర్జీలకు పరిష్కార మార్గాలు లభించేందుకు అవకాశాలు మెరుగుపడుతున్నాయన్నారు. సామాజిక భద్రతా పింఛన్లు, భూ సమస్యలు, ఆరోగ్యశ్రీ వర్తింపు ఆక్వా చెరువులు సమ స్యలు, అక్రమ మైనింగు ఇత్యాది సమస్యలపై అర్జీలు అందాయి . అర్జీలు మరలా మరలా దరఖాస్తు చేసేందుకు ఆస్కారం లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ గడువు దాటిన అర్జీ లేకుండా జిల్లా అధికారులు ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేసుకోవాలన్నారు. జిల్లా అధికారులు ఎప్పటికప్పుడు తమ లాగిన్ వచ్చిన అర్జీలపై క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి విచారణ నివేదికను ఆన్లైన్లో అప్లోడ్ చేసి సంతృప్తికర స్థాయిలో అర్జీలు పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ధ్యానచంద్ర తెలిపారు. అదేవిధంగా జాయింట్ తనిఖీలు ఎప్పుడు అందరు అధికారులు సమన్వయంతో క్షేత్రస్థాయికి వెళ్లి విచారణ నివేదికను రూపొందించి ఆన్లైన్లో అప్లోడ్ చేయాలన్నారు జిల్లా అధికారులు తమ పర్యటనలో భాగంగా తమ పరిధిలోని గ్రామ సచివాలయాలను సందర్శించి మీ మీ శాఖల పరంగా అందిస్తున్న సర్వీ సులను తనిఖీ చేయాలన్నారు. "బాలికలపై లైంగిక వేధింపులు ఆపడంలో సహాయపడండి" గుడ్ టచ్ -బ్యాడ్ టచ్ వివరిస్తూ అని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ముద్రించిన గోడప త్రికను ఆవిష్కరించారు. కోనసీమ రైతు పరిరక్షణ కమిటీ ప్రధాన కార్యదర్శి అయితా బత్తుల కోటేశ్వరరావు తదితరులు సాగు నీటి ఎద్దడి సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వారిని కోరగా పరిష్కారానికి చర్యలు కొనసాగుతున్నాయని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఓ వెంకటేశ్వర్లు, ఆర్డబ్ల్యూఎస్ పంచాయతీరాజ్ రహదారులు భవనాల శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్లు సిహెచ్ వి కృష్ణారెడ్డి చంటిబాబు, బి రాము, డి సి హెచ్ ఎస్ పద్మశ్రీ రాణి డిపిఓ వి. కృష్ణ కుమారి డిఆర్డిఏ పిడి వి శివశంకర్ ప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారి కే నాగేశ్వరరావు,జిల్లా గృహ నిర్మాణ సంస్థ అధికారి ఎం బాబురావు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎం దుర్గారావు దొర, జిల్లా నీటి యజమాన్య సంస్థ పీడీ ఎస్ మధుసూదన్ డిఎం పౌరసరఫరాలు కే తులసి, పశుసంవర్ధక శాఖ జెడి డాక్టర్ జైపాల్, ఎల్ డి ఎం లక్ష్మీనారాయణ డి ఐ పి ఆర్ ఓ, కె. లక్ష్మీనారాయణ,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## "జగనన్నకు చెబుదాం" పెండింగ్ అర్జీలు వెంటనే పరిష్కరించాలి



మచిలీపట్నం కలెక్టరేట్: ప్రజాపాలన ఫిబ్రవరి 27: జిల్లాలో ఆధార్ అప్డే షన్కు సంబంధించి అత్యుత్తమ సేవలందించిన డిజిటల్ అసిస్టెంట్లకు జిల్లా కలెక్టర్పి. రంజిత్ బాషా ప్రశంసాపత్రాలు అందజేశారు.కలెక్టరేట్ సోమవారం కలెక్టర్ స్పందన నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగాకలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి నేరుగా ముఖ్యమంత్రికి తెలియజేసేందుకు జగనన్నకుచెబుదాం కార్యక్రమం త్వరలో ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారన్నారు."జగనన్నకు చెబుదాం" ఎంతో ప్రాధాన్యత కార్యక్రమమని, స్పందన లాగిన్లోనే "జగనన్నకు చెబుదాం" క్లిక్చేసి ఓపెన్ చేస్తే వివిధ శాఖలకు చెందిన అర్జీలు కనబడతాయన్నారు. వాటిని పరిశీలించి పరిష్కరించాలన్నారు.గడువుదాటినవి వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలో మండలాల ప్రత్యేకాధికారుల జాబితా రివైజ్ చేశామని కలెక్టర్ తెలిపారు. అదే విధంగా వివిధ అసెంబ్లీనియోజక వర్గాలకు ఏర్పాటు చేసిన ప్రత్యేకాధికారుల జాబితా కలక్టర్ తెలియజేశారు. మచిలీపట్నం నియోజకవర్గానికిమున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ పెడనకు బందరు ఆర్ డివో, అవనిగడ్డకు డిఈఓ, పెనమలూరుకుడిఎంఅండ్ హెచ్, పామర్రుకు ఉయ్యూరు ఆర్ డిఓ, గుడివాడకు గుడివాడ ఆర్ డిఓ, గన్నవరంకు డిసిహెచ్ఎస్ప్రత్యేకాధికారులుగా ఉంటారన్నారు.జిల్లాలో వివిధ సచివాలయాల్లో ఆధార్ అప్డేషన్ నమోదు కేంద్రాలు ఏర్పాటు చేయగా ఇప్పటి వరకు జిల్లాలో 49,000 ఆధార్అప్ డేషన్ సేవలు అందించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ అంశానికి సంబంధించి ఉత్తమ సేవలు అందించిన సచివాలయ డిజిటల్ అసిస్టెంట్లకు కలెక్టర్ ప్రశాంస పత్రాలు అందజేశారు.

స్పందన అర్జీలు

పెడనలో గూడూరు రోడ్డు రైల్వే ట్రాక్ వద్ద నివశిస్తున్న వారికి రహదారి సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరుతూ కుర్మా జ్యోతి తదితరులు కలెక్టర్ను కలసి స్పందనలో అర్జీ సమర్పించగా, పెడన మున్సిపల్ కమీషనర్ అవసరమైనచర్యలు తీసుకోవాలని కలెక్టర్ వీసి ద్వారా ఆదేశించారు.మోపిదేవి మండలం అన్నవరం గ్రామానికి చెందిన దువ్వూరి మరియ్మ ఇల్లు నిర్మించుకుంటున్నట్లుతెలియజేస్తూ, ఇసుక ఇచ్చారని, గాని సిమెంటు, ఇనుము ఇంకా ఇవ్వలేదని, ఇప్పించాలని కోరుతూ స్పందనలో అర్జీసమర్పించగా గృహనిర్మాణ అధికారులు వెంటనే అర్జీదారుకు మెటిరీయల్ అందజేయాలని కలెక్టర్ఆదేశించారు. ఉంగుటూరు మండలం ఆత్కూరి గ్రామానికి చెందిన వృద్ధురాలు పఠాన్ దరియాబి తన పెద్ద కొడుకు తనకు తెలియకుండా తన ఇల్లు ఆక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని, రద్దు చేయాలని కోరుతూ స్పందనలో అర్జీ సమర్పించగా, అర్జీదారు పత్రాలను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రిజిస్ట్రేషన్ శాఖాధికారులను ఆదేశించారు.డిఆర్వో ఎం. వెంకటేశ్వర్లు, డిప్యూటీ కలెక్టర్ కెఆర్ ఆర్ సి బి. నారాయణ రెడ్డి, బందరు ఆర్ డివో ఐ. కిషోర్ స్పందనలో పాల్గొని ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సమావేశంలో డిఎం అండ్ హెచ్ డా. గీతాబాయి, డ్వామా పిడి జి.వి. సూర్యనారాయత, సిపివో వై. శ్రీలత, డిఎల్డీవో సుబ్బారావు, డిఇవో తాహెరా సుల్తానా, ముడా విసి రాజ్యలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## యువనేస్తం అసోసియేషన్ అధ్యక్షులు మునిశేఖర్ జన్మదిన సందర్భంగా అన్నదాన కార్యక్రమం: కార్యదర్శి జస్వంత్



శ్రీకాలహస్తి. ప్రజాపాలన ప్రతినిధి : ఏర్పేడు మండలం రాజులపాళెం ఎస్. టి. కాలనీలో యువనేస్తం అసోసియేషన్ అధ్యక్షులు మునిశేఖర్ గారి జన్మదిన సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించి, కేక్ కట్ చేయించి అన్నదానం కార్యక్రమం చేయడం జరిగిందని మరియు చిందేపల్లి ఎస్టీ కాలనీలో కేక్ కట్ చేయడం జరిగిందని యువనేస్తం కార్యదర్శి జస్వంత్ తెలిపారు. ఈ సందర్భంగా యువనేస్తం కన్వీనర్ హనుమంతు నాయక్,వినోద్ లు మాట్లాడుతూ సరిగ్గా 4 సం??ల క్రితం మునిశేఖర్ గారు తనతో అన్న మాటలు, లితినే అన్నంలో రుచులు వెతుక్కునే మనుషులకు, ఆకలి విలువ కనిపించదు అనిలి. పేదరికం నుంచి వచ్చిన వారికే మనం తినే ప్రతి మెతుకు ఎంత విలువైనదో తెలుస్తుంది. లిమీరు నమ్మండి, మనం కలసి పని చేద్దాం. పేద వారి జీవితాల్లో వెలుగును నింపడానికి మన వంతు కృషి చేద్దాం అనే ఏకైక అంశాన్ని దృష్టిలో ఉంచుకొని, తనతో పాటు ఉన్న మా లాంటి యువకులందరిని కలుపుకొని లియువనేస్తం అసోసియేషన్లి అనే సంస్థను స్థాపించి, నిరంతరాయంగా పేదల కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ, ముఖ్యంగా కరోన సమయంలో శ్రీ కాళహస్తి నియోజకవర్గం లో ఉచితంగా వంట సామాగ్రి అందిస్తున్నప్పుడు , పలు గిరిజన కాలనీలలోని పిల్లలు విద్యకు దూరంగా ఉన్నారని గుర్తించి, వారు విద్యలో రాణించాలని వారి కోసం ఉచితంగా సాయంత్రం పూట బడులు నిర్వహిస్తూ, మా అందరికి మార్గదర్శిగా నిలుస్తున్న గొప్ప మానవతావాది, తన స్వంత పనులైన ఆపేస్తాడేమో గాని, సమాజానికి తన వంతు సేవ చెయ్యడానికి ఎల్లప్పుడూ ముందు ఉండే వ్యక్తి, మృదుస్వభావి, ఇతరులు ఆపదలో వున్నప్పుడు వెంటనే స్పందించి, వారి మోములో చిరునవ్వు చూడాలని పరితపించే మంచి మనసున్న వ్యక్తి, యువనేస్తం అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ మధురాంతకం మునిశేఖర్ గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువనేస్తం కార్యదర్శి జస్వంత్, చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు వినోద్,కన్వీనర్ హనుమంత్ నాయక్,కోశాధికారి మునెమ్మ,మండల కన్వీనర్లు అరుణ,నాగమణి,యువనేస్తం టీచర్లు లక్ష్మీ, లక్ష్మీ, ముత్యాలమ్మ,వెంకటేష్,మారయ్య,అంకయ్య తదితరులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ జిల్లా కార్యదర్శిగా నాగేశ్వరావు ఎన్నిక



దాచేపల్లి ప్రజా పాలన న్యూస్: యుటిఎఫ్ జిల్లా కార్యదర్శిగా ఏలియంపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న వట్టేపు నాగేశ్వరావు ఎన్నికయ్యారు . పల్నాడు జిల్లా నరసరావుపేట లోని కొత్తా రఘురామయ్యా కళాశాల నందు ఆదివారం యుటిఎఫ్ ప్రధమ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో యుటిఎఫ్ పల్నాడు జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యవర్గం లో పల్నాడు జిల్లా దాచేపల్లి కి చెందిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఏలియంపేట నందు ప్రధానో పాధ్యాయులుగా పని చేస్తున్న వి.నాగేశ్వరరావు జిల్లా కార్యదర్శి గా ఎన్నికయ్యారు..ఉపాధ్యాయుల సమస్యలపై స్పందించే నాగేశ్వరరావు జిల్లా కార్యదర్శి గా ఎన్నిక కావడం పట్ల మండల ఉపాధ్యాయులు మరియు వివిధ ప్రజా సంఘాల నాయకులు ఆనందం వ్యక్తం చేశారు.

## పోలీస్ ప్రధాన కార్యాలయంలో స్పందన కార్యక్రమం నిర్వహించిన బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్



బాపట్ల జిల్లా ప్రజా పాలన ఫిబ్రవరి 27:జిల్లా నలుమూలల నుండీ విచ్చేసిన ప్రజలు తమ సమస్యలను స్వేచ్ఛగా జిల్లా ఎస్పీవిన్నవించుకున్నారు. సమస్యల సత్వర పరిష్కరానికి సంబంధిత పోలీస్ అధికారులతో ఫోన్ లో మాట్లాడిన జిల్లా ఎస్పీ స్పందన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ. జిల్లా ఎస్పీ నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 43 పిటీషన్ లు పరిష్కారం త్వరగా తగు సమయంలో చేస్తామని జిల్లా ఎస్పీ చెప్పడం జరిగింది అందరి సమస్యలను గుర్తించి ప్రతి ఒక్కరి సమస్యలను తగు సమయంలో చేయాలని జిల్లా ఎస్పీ అధికారులకు ఆదేశించారు.

## జిల్లాలో స్పందన అర్జీల పరిష్కరించడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి: జాయింట్ కలెక్టర్ కె. శ్రీనివాసులు



బాపట్ల జిల్లా ప్రజా పాలన ఫిబ్రవరి 25: సోమవారం బాపట్ల కలెక్టరేట్ లో జాయింట్ కలెక్టర్ స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలు గడువులోగా పరిష్కరించడానికి అధికారులు చర్యలుతీసుకోవాలన్నారు.జిల్లాలో మంజూరు చేసిన ప్రజలందరి గృహాలను నిర్మించడానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా లింటెల్ లెవెల్ మరియు రూఫ్ లెవెల్ లో ఉన్న గృహాలను పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. పునాదుల స్థాయిలో ఉన్న గృహ నిర్మాణ లబ్ధిదారులకు డి.ఆర్.డి.ఏ మరియు మెప్మా ద్వారా బ్యాంక్ రుణాలను ఇప్పించాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.లక్ష్మీ శివ జ్యోతి,గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ ప్రసాద్,డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ అర్జున్, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ శంకర్ నాయక్, వ్యవసాయ శాఖ జె.డి అబ్దుల్ సత్తార్, పశుసంవర్ధక శాఖ హనుమంతరావు,పౌర సరఫరాల శాఖ డి.ఎం శ్రీలక్ష్మి, డి.ఎస్.ఓ విలీమ్స్, తదితరులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

## కాలువను శుభ్రం చేయాలి



జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి.:దుర్గంధంతో ముక్కు మూసుకుని వెళుతున్న జనాలు జగ్గంపేట హెచ్ పి పెట్రోల్ ప్రక్కన గల పెద్ద కాలువలో చెత్తాచెదారంతో నిండిపోయి విపరీతమైన వాసన వస్తుంది.దీనివలన అనేకమైనటువంటి అంటూ వ్యాధులు రావటానికి పుష్కలంగా ఇదే నిదర్శనం అని చెప్పక తప్పదు ఎందుకంటే ఆ కాలువలో చుట్టుప్రక్కల వాళ్ళందరూ చెత్తాచెదారంతో నింపుతున్నటువంటి పరిస్థితి సరిగ్గా నడుచుకుంటూ అక్కడికి వచ్చేసరికి ముక్కు మూసుకుని వెళ్లవలసిన పరిస్థితి జగ్గంపేట మేజర్ పంచాయతీ అయినా ఇటువంటి దుర్గంధంతో నిండి ఉందని వాసన భరించలేకపోతున్నామని ఇక్కడకు వచ్చిన ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు దీనిపై దృష్టిఉంచి సంవత్సరానికి ఒక్కసారైనా ఆ కాలును క్లీన్ చేస్తే బాగుంటుందని ప్రజలు అంటున్నారు. కనీసం బ్లీచింగ్ అయిన నెలకు ఒకసారి జల్లినట్లయితే ఆ వాసం నుండి తప్పించుకోవచ్చని వారి అభిప్రాయం ఎప్పటినుండో ఈ దుర్గంధం ఇలా వస్తున్నా ఏ అధికారి కానీ నాయకులు కానీ పట్టించుకోలేనటువంటి పరిస్థితి మేజర్ పంచాయతీ అయిన జగ్గంపేటలో నిండు ఉంది ఒక్కసారి అధికారులు ఆ కాలువను పరిశీలించినట్లయితే వాస్తవాలు వాళ్లకే తెలుస్తాయని ప్రజలు వాపోతున్నారు.

## స్పందనలో 53 వినుతుల స్వీకరణ



నరసాపురం, ఫిబ్రవరి 27 (ప్రజాపాలన ప్రతినిధి) :స్పందన కార్యక్రమంలో అందిన ప్రతి పిర్యాదును సత్వరమే పరిష్కరించి పిర్యాదు దారులకు భరోసా కల్పించాలని సబ్ కలెక్టరు ఎం. సూర్యతేజ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక సబ్ కలెక్టరు కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమానికి డివిజన్ నుండి వచ్చిన ప్రజల నుండి అందిన 53 పిర్యాదులను సబ్ కలెక్టర్ ఎం సూర్యతేజ స్వీకరించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టరు మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను గడువులోగా పరిష్కరించే విధంగా మండల స్థాయి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. స్పందనలో అందిన అర్జీలను రీఓపెన్ కాకుండా స్పష్టతతో పరిష్కరించాలని సబ్ కలెక్టరు ఎం. సూర్యతేజ ఆదేశించారు. స్పందన కార్యక్రమంలో అందిన అర్జీలలో భూ సమస్యలు , రేషన్ కార్డులు, పింఛన్లు, గృహ నిర్మాణాలు, భూమి తగాదాలు, మత్స్యశాఖ, వైద్య ఆరోగ్యశాఖ , మహిళా శిశు సంక్షేమం తదితర సమస్యల పై వినతులు అందాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల డివిజన్, మండల స్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శానపల్లిలంక లో కోఆర్డినేటర్లు ఆధ్వర్యంలోజల జీవన మిషన్ అవగాహన సదస్సు




అయినవిల్లి పిబ్రవరి27 ప్రజాపాలన ప్రతినిధి.అంబేద్కర్ కోనసీమ జిల్లా శానపల్లిలంక పంచాయతీ సర్పంచ్ పంబల కుమారి అధ్యక్షతన లో జల జీవన మిషన్ అవగాహన సదస్సు సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్లు చందు, వెంకటరమణ, జి సురేంద్ర.మాట్లాడుతూ..కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న జల జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటిలోని ప్రతి వ్యక్తికీ సుమారు 55 లీటర్ల తాగు నీటిని కుళాయిల ద్వారా అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నాయన్నారు.ఇంటింటికి సురక్షితమైన మంచినీటిని అందించట మే జలజీవన్ మిషన్ లక్ష్యమని , జలజీవన్ మిషన్ ద్వారా గ్రామంలోని ప్రతి ఇంటికి తాగునీటి కుళాయి కలెక్షన్లు అందిస్తామని తెలిపారు. నీటి విషయంలో తగు జాగ్రత్తలు పాటించాలని, నీటిని జాగ్రత్తగా వాడుకోవాలని సూచించారు. అనంతరం గ్రామ ప్రజలలో అవగాహన కల్పించి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ సభ్యులు పచ్చిమాల సుబ్బారావు, పంబల గోపి, పంచాయితీ వైస్ ప్రెసిడెంట్ మరియు పాలకవర్గ సభ్యులు మరియు పంచాయతీ సిబ్బంది, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, వాలంటీర్లు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## క్రైస్తవులు ప్రార్థన మందిరాన్ని ధ్వంసం చేసి ప్రార్థనాపరులను చంపుతామని బెదిరించిన వారిపై తగు చర్యలు తీసుకోవాలి



బాపట్ల జిల్లా ప్రజా పాలన ఫిబ్రవరి 27: కర్లపాలెం మండలం నల్లమోతు వారి పాలెం గ్రామ పరిధిలో క్రైస్తవులు ప్రార్థన మందిరాన్ని ధ్వంసం చేసి ప్రార్థనాపరులను చంపుతామని బెదిరించిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని బాపట్ల ప్రాంతం గత 150 సంవత్సరాల నుంచి క్రైస్తవుల ప్రార్థన మందిరాలు క్రైస్తవ మిషనరీలు ఈ ప్రాంతంలో అన్ని కులాలకు సేవలు చేసి హిందూ ,ముస్లిం, క్రైస్తవులు కలిసిమెలిసి ఉండే ప్రాంతం బాపట్ల ఈ ప్రాంతంలో క్రైస్తవుల పైన గతంలో ఎప్పుడు కూడా మతోన్మాదులు దాడులు చేయడం చర్చిలు కూల్చడం జరుగుతున్నాయి మన బాపట్లలో జిల్లాగా ఏర్పడిన తర్వాత మొట్టమొదటిసారిగా కర్లపాలెం మండలం నల్లమోతు వారి పాలెం కొన్ని సంవత్సరాలుగా పూరిపాకలో ప్రార్థనలు చేసుకుంటున్నారు. ఆ స్థలానికి సంబంధించిన యజమానులు ఏమని వెంకట రమణ, %దీజ% కులమునకు చెందినవారు వారు క్రైస్తవులుగా ప్రార్థనలు జరుపుకుంటున్న రు ఈ మధ్యకాలంలో ఆ మందిరానికి ప్రార్థనకు వెళ్లిన వారిని గ్రామ బహిష్కరణ చేస్తామని హెచ్చరించారు. అప్పుడు ఉన్నటువంటి పోలీస్ అధికారులు వద్దకు వెళ్లి ఫిర్యాదు చేయగా కొంతకాలం సద్దుమణిగింది ఈనెల 20వ తారీకున స్థానికంగా ఉన్న అటువంటి 20 మంది ముకుముడంగా వచ్చి ప్రార్థన మందిరాన్ని కూల్చి చంపుతామని బెదిరిస్తున్నారు. ప్రార్థన నడుపుతున్న ఏమని ప్రసాద్ భార్య వెంకటరమణ కలిసి కర్లపాలెం ఎస్సై కి ఫిర్యాదు చేయగా పోలీస్ వారు వెంటనే స్పందించి చర్చి కూల్చిన వారిపై ఎఫ్ ఐ ఆర్ నెంబర్ 25/ 2020,బి23 క్రింద సెక్షన్ 143 , 448, 4 27, 509, 149 ఐపిసి క్రింద నమోదు చేసినారు మా మీద కేసు పెడతారని ముద్దాయిలు అంత కలిసి గడ్డపారలు తీసుకొని ఏసుప్రభు శిలువను, ఆయన ఫోటోలను ధ్వంసం చేశారు ప్రశాంతమైన వాతావరణాన్ని ఇలాంటి మతోన్మాదులు చర్చిలను కూల్చి గ్రామాల్లో వివాదాలకు కారం కూల్ అవుతున్నారు. ఆ గ్రామ శ్రేయస్సు కొరకు క్రైస్తవ మనోభావాలు దెబ్బతినకుండా ఎవరి మతాన్ని వారు గౌరవించుకునే లాగా ప్రశాంత వాతావరణన్ని ఏర్పాటు చేసి అక్కడ జరిగే ప్రార్థనలకు అంతరాయం జరగకుండా ప్రార్థనలకు వచ్చే పోయే విశ్వాసులకు రక్షణ కల్పించి ముద్దాయి ఉన్నటువంటి వారిని భవిష్యత్తులో క్రైస్తవ ప్రార్థన మందిరం జోలికి గాని తనలో ప్రార్థనలో పాల్గొనటువంటి మీదకు గాని రాకుండా చట్టపరమైన చర్యలు తీసుకొని పై ఉదయించబడిన ముద్దాయిని బైండోవర్ చేయవలసినదిగా కోరుచున్నాము.

## భర్తని హత్య చేసిన భార్య ప్రియుడు, ప్రియుని స్నేహితులు

**48 గంటల్లో హత్య కేసును శేధించిన పోలీసులు**



కంచికచర్ల ఫిబ్రవరి 27 ప్రజా పాలన ప్రతినిధి:వీరు ల పాడు మండలం జుజ్జూరు గ్రామానికి చెందిన కుంచం రామారావు రేషన్ డీలర్ గా విధులునిర్వహిస్తున్నా రు. తన భార్య భార్గవికి కంచికచర్ల మండలం మొగు లూరు గ్రామంలో ఏఎన్ఎం గా ఉద్యోగం రావటంతో రాకపోకులకు ఇబ్బంది కలుగుతున్న నేపథ్యంలో కం చికచర్ల పెద్ద బజారులో ఒక గృహాన్ని అద్దెకు తీసుకొ ని నివసిస్తున్నారు. గతంలో జెసిపి నడిపే రామారావు వద్ద జుజ్జూరు గ్రామానికి చెందిన మొగులూరి ప్రవీణ్ ఆపరేటర్ గా పనిచేస్తున్న నేపథ్యంలో ప్రవీణ్ ఇంటికి తరచూ వస్తు పోతూ ఉన్న క్రమంలో భార్గవితో అక్రమ సంబంధం ఏర్పడింది. వీరిద్దరిని చూసిన రామారావు పలుమార్లు హెచ్చరించాడు. ఈ నేపథ్యంలో భార్గవి ప్ర వీణ్ తో కలిసి తమ అక్రమ సంబంధానికి అడ్డుగా ఉ న్న రామారావుని అడ్డు తొలగించాలని నిర్ణయించుకు న్నారు. 24వ తేదీ సాయంత్రం సమయంలో రామారా వు భార్గవి తో అక్రమ సంబంధం విషయంపై గొడవ ప డగా, భార్గవి ప్రవీణ్ కి ఫోన్ చేసి తనభర్తనుచంపేద్దాం రమ్మని చెప్పటంతో, ప్రవీణ్ తన స్నేహితులైన మొగు లూరు బుచ్చిబాబు, పులి సురేష్ ల సహాయాన్ని కో రాడు.తలకు ఒక కవరు తగిలించి ఊపిరాడకుండా చేసి ఎవరికి అనుమానం రాకుండా చంపేద్దామని దా నికి సహకరించాలని కోరటంతో బైక్ పై భార్గవి ఇంటికి వచ్చిన ముగ్గురు స్నేహితులు రామారావుతో ఘర్షణ కు దిగారు. బుచ్చిబాబు, సురేష్ లు రామారావు కా ళ్లు చేతులు కదలకుండా పట్టుకోగా, ప్రవీణ్ రామారా వు మీద కూర్చొని చాతిపై గుండెపై పిడిగుద్దులు గు ద్దుతూ, రామారావు తలకు తనతో తెచ్చుకున్న క వరు తగిలించి ఊపిరిగడకుండా చేసి చంపుదామని ప్రయత్నం చేశాడు. అప్పుడు భార్గవి రామారావు టె స్టికల్స్ ను గట్టిగా పిసకడంతో పెనుగులాడిన రామా రావు ప్రవీణ్ ఎడమ చేతిని కొరికి కవర్ను చించి గట్టి గా కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు దారిన పో యేవారు రావడంతో ప్రవీణ్, బుచ్చిబాబు, సురేష్ లు వారు వేసుకొచ్చిన వాహనాన్ని అక్కడే వదిలి పారి పోయారు. రామారావుని వెంటనే 108 లో నందిగా మ ప్రభుత్వాసుపత్రికి తరలించగా, చికిత్సపొందుతూ 25వ తారీకు తెల్లవారుజామున 3.15 సమయంలో మృతి చెందటం జరిగిందని ఏసిపి వివరించారు. ఈ కేసులో ఎంతో చాకచక్యంగా వ్యవహరించి, తక్కువ సమయంలో నిందితులను అదుపులోకి తీసుకున్న నందిగామ రూరల్ సీఐ నాగేంద్ర కుమార్, కంచికచర్ల ఎస్సై సుబ్రహ్మణ్యం వారి సిబ్బందిని ఏసిపి అభినం దించారు. వీరికి త్వరలో రివార్డు అందజేయడం జరు గుతుందని తెలిపారు.

## రిపబ్లిక్ అండ్ పార్టీ ఆఫ్ ఇండియా( ఏ) రాష్ట్రస్థాయి సమావేశం

**ముఖ్య అతిథిగా మోహన్ లాల్ పాటిల్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్ పి ఐ (ఏ)**




విజయవాడ ప్రజా పాలన ప్రతినిధి : నగరంలోని గాంధీనగర్ ప్రెస్ క్లబ్ నందు ఈరోజు జరిగిన రిపబ్లిక్ అండ్ పార్టీ ఆఫ్ ఇండియా( ఏ) రాష్ట్ర స్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా జాతీయ ప్రధాన కార్యదర్శి మోహన్ లాల్ పాటిల్ ప్రధాన ఆకర్షణగా నిలిచారు. రాబోవు 2024 సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని విచ్చేసిన నాయకులకు కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నాయకుడు రాబోవు ఎన్నికల సమయాన్ని దృష్టిలో పెట్టుకుని గ్రామ గ్రామాన అట్టడుగు వర్గాలకు, బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేసే పార్టీ రిపబ్లిక్ అండ్ పార్టీ ఆఫ్ ఇండియా (ఏ) అని ప్రచారం చేయాలి అన్నారు. మహా నాయకులు పూలే అంబేద్కర్ ఆలోచన విధానాలతో నడుచుకునే పార్టీ అని పార్టీ అధికారంలోకొస్తే సమన్యాయం పాటించే దిశగా నిర్ణయాలు ఉంటాయి అని ప్రజలకు తెలియజేయాలి అని ఆ విధంగా అట్టడుగు వర్గాల ప్రజలను ఆకర్షించాలి అని హితవు పలికారు. రాష్ట్ర అధ్యక్షుడు సాదే డేవిడ్ రాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సమన్వయంతో పని చేస్తే వచ్చే ఎన్నికలలో విజయం సాధించవచ్చు అని అన్నారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మేక వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పార్టీ పెద్దలు ఆదేశించిన విధంగా గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేసి కార్యకర్తలకు సమన్వయం కల్పిస్తూ పార్టీని ఆంధ్ర రాష్ట్రంలో అధికారంలోకి తీసుకువస్తామని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన జాతీయ నాయకులు పాటిల్ కి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు.కృష్ణా జిల్లా ప్రెసిడెంట్ ఆరేపు నాగ రామరాజు యాదవ్ మాట్లాడుతూ నాకు ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా తూచా తప్పకుండా పాటిస్తూ పార్టీ అభివృద్ధికి తోడ్పడుతానని ఈ సందర్భంగా అనీ కృష్ణాజిల్లా అధ్యక్ష హోదాలో పాల్గొనడం సంతోషదాయకంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా (ఏ) జాతీయ ఉపాధ్యక్షులు డి కళ్యాణ్ రావు, దక్షిణ భారతదేశ అధ్యక్షుడు బి అంజయ్య, జాతీయ కార్యదర్శి పిట్ట వరప్రసాద్, గంజి పూర్ణిమ మహిళా విభాగ ఉపాధ్యక్షురాలు, మహిళా కార్యదర్శి సరస్వతీ, రాష్ట్ర ప్రచార కార్యదర్శి కే మోజెస్, ఎస్.కె ఆమీన్ బాయ్ స్టేట్ మైనారిటీ విభాగం అధ్యక్షులు, కారే రవీంద్ర తెలంగాణ స్టేట్ కమిటీ మెంబర్ కృష్ణా జిల్లా ప్రెసిడెంట్ ఆరేపు నాగ రామరాజు యాదవ్ మరియు వివిధ జిల్లాల నుంచి వచ్చిన పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.



## ఆర్ పి ఐ' పార్టీ గెలుపే లక్ష్యంగా రాష్ట్ర సమావేశం..

**రాష్ట్ర ముస్లిం మైనారిటీ అధ్యక్షుడు ఆమీన్ భాయ్...**





విజయవాడ: ప్రజా పాలన ప్రతినిధి:భారత రాజ్యాంగ నిర్మాత' బాబా సాహెబ్' భారతరత్న, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చేతుల మీదుగా 1956 సంవత్సరంలో స్థాపించిన రిపబ్లికన్ పార్టీ అఫ్ ఇండియా (అంబేద్కర్). 67 వార్షికోత్సవ0 మరియు 2024 లో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఆంధ్ర ప్రదేశ్ లో అభ్యర్దుల ప్రకటన. రాష్ట్ర కార్యవర్గ సమావేశం సోమవారం విజయవాడ, గాంధీనగర్, ప్రెస్ క్లబ్ లో జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర ముస్లిం మైనారిటీ అధ్యక్షుడు ఆమీన్ భాయ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల ప్రజలను మోసం చేస్తున్నారు అని, రాబొవు 2024 ఎన్నికల్లో దేశ వ్యాప్తంగా అభ్యర్దులను ఎన్నిక జరుగుతుంది అని, గెలుపు గుర్రలను సిద్ధం చేస్తున్నట్టు తెలుపారు, రానున్న ఎన్నికల్లో గుంటూరు తూర్పు అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్దిగా పోటీ చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమానికిముఖ్య అతిథిగా జాతీయ ప్రధాన కార్యదర్శి మోహన్ లాల్ పాటిల్ జాతీయ అదనపు కార్యదర్శి పిట్ట వరప్రసాద్ రాష్ట్ర ఎన్నికల ఇంచార్జి ' మేక వెంకటేశ్వర రావు అధ్యక్షతన ఈ కార్యక్రమానికి అంజయ్య, కళ్యాణ రావు, డేవిడ్ రాజు, మోహన రావు, నాగ మల్లి రాజు, అర్జున్, శ్రీనివాస రావు, ముస్తక్ భాయ్, ప్రభాకర్, మోజెస్, మరియు పార్టీ అభిమనులు భారీగా తరలి వచ్చారు,

## వైభవంగా కోదండరాముని పునః ప్రతిష్టాపన కార్యక్రమం



నరసాపురం, ఫిబ్రవరి 27 (ప్రజాపాలన ప్రతినిధి) :పట్టణంలోని మెయిన్ రోడ్డులో కొలువై ఉన్న కుమ్మర వీధి రామాలయంగా పేరుగాంచిన శ్రీ కోదండ రామాలయం పునః ప్రతిష్టావన కార్యక్రమాలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం అత్యంత వైభవంగా ప్రారంభించారు. కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్, ఎన్నారై కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు ఆర్థిక సహకారంతో పూర్వ గర్భాలయాన్ని, అంతరాలయాలను పునర్నిమించి వేద పండితుల ఆధ్వర్యంలో కోదండరామస్వామి వార్లను మార్చి మూడవ తేదీన పునః ప్రతిష్టాపన చేయనున్న కార్యక్రమాలను సోమవారం అత్యంత వేడుకగా వైభవోపేతంగా ప్రారంభించారు. ఈ వేడుకలలో భాగంగా సోమవారం వేద పండితుడు పెద్దింటి అనిల్ కుమార్ ఆచార్యుల ఆధ్వర్యంలో కొవ్వలి రామ్మోహన్ నాయుడు, శిరీష దంపతులచే గోవు, మంగళ వాద్యాలతో వేదమంత్ర సహిత గ్రామ ప్రదక్షిణతో పున ప్రతిష్ట కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం వేద పండితుల ఆధ్వర్యంలో విఖానస స్తోత్ర పారాయణ, స్వస్తి వచనము, విశ్వక్సేన పూజ, పుణ్యాహవచన, వాస్తు దీక్షాధారణ, అఖండ దీపారాధన, కల్మషహోమం తదితర కార్యక్రమాలను అత్యంత ఘనంగా, కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో పలువురు వేదపండితులు, పట్టణ ప్రముఖులతో పాటు ప్రముఖ సినీ గేయ రచయిత చేగొండి అనంత శ్రీరామ్ కూడా పాల్గొని స్వామి వార్ల సేవలో తరించారు. ఈ కార్యక్రమాలలో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి సేవలో తరించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఐదు రోజులపాటు అత్యంత వేడుకగా నిర్వహించనున్న వేద కార్యక్రమాలలో భాగంగా ఆలయం వద్ద మొదటిరోజు సోమవారం సాయంత్రం 6 గంటల నుండి పద్య గాన శిఖామణి సివివి సత్యనారాయణమూర్తి చే రామ పద్యగానం, ప్రముఖ చలనచిత్ర గేయ రచయిత చేగొండి అనంత శ్రీరామ్ చే రామగేయ గానం, ప్రఖ్యాత గిన్నిస్ రికార్డు గ్రహీత, మాస్ట్రో గజల్ శ్రీనివాస్ చే సనాతన ధర్మ భక్తి గీతాలాపన కార్యక్రమాలను అత్యంత వేడుకగా నిర్వహించనున్నామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహావిష్కరణ చేసిన హెూం మంత్రి తానేటి వనిత ప్రభుత్వ విప్ సామినేని ఉద యభాను



వత్సవాయి ఫి బ్రవరి 27 ప్రజాపాలన ప్రతినిధి: వత్స వాయి గ్రామంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై యస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర హెూంశాఖ మంత్రివర్యులు తానేటి వనిత,ఆం ధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్ శాసనసభ్యులు సామినేని ఉదయభానుపాల్గొని విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హెూం మంత్రి మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకి ఆదర్శ వాది గొప్ప మానవతావాది వైయస్ రాజశేఖర్ రెడ్డని కొనియాడారు ప్రభుత్వ విప్ ఉదయ భాను మాట్లాడుతూ పేద ప్రజల కోసం రైతుల కోసం అహర్నిశలు శ్రమించిన ఏకైక ముఖ్య మంత్రి రాజశేఖ ర్ రెడ్డన్నారు ఆయన సంస్కరణలు రైతులకు బాగా ఉ పకరిస్తాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు ఈ కా ర్యక్రమంలో వైసీపీ కార్యకర్తలు ప్రజలు విరివిగా పాల్గొ న్నారు

# పాలనలో నిబంధనలు కన్నా అవినీతి రూలే పాలిస్తుందా !

## ఓటు కోసం తీసుకునే నోటు జీవితాలను దోచేస్తుంది

## రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ మేడా శ్రీనివాస్, ఆవేదన



రాజమహేంద్రవరం: ప్రజాపాలన ప్రతినిధి: ప్రేక్షక పాత్రగా మిగిలిపోతున్న అ నీ శా శాఖ అని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (ఆర్పిసి)ప్రధాన కార్యాలయంలో జరిగిన వారాంతపు సమావేశంలో ఆర్పిసి వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ తీవ్ర మనస్తాపం చెందారు. ప్రభుత్వం ఉద్యోగులకు జీతాలు ఇవ్వటంలో తీవ్రమైన జాప్యం చేస్తున్న కారణంగా ఉద్యోగులు అవినీతి సంబంధిత అవినీతి నిరోధక శాఖకు (అనీశా)అవినీతి ని అరికట్ట లేకపోతుందని, ఇది వరకు ప్రభుత్వ ఉద్యోగి లంచం తీసుకోవటానికి భయపడుతూ బిక్కు బిక్కు మంటు తీసుకునేవారని, ఆంధ్రప్రదేశ్ లో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు అవినీతి మయంగా మారి పోయాయని, ఉద్యోగుల అధికార దుర్వినియోగం పైన, అవినీతి వేధింపుల పైన భాదితులు పిర్యాదులు చేస్తున్నా సంబంధిత ఉన్నత అధికారులు గాని, అనిశా శాఖ గాని లక్ష్య పెట్టడం లేదని, పి ర్యాదులు బుట్ట దాఖలు చేస్తున్నారని, అవినీతి పై విచారణ అంటే మరో పెద్ద అవినీతికి మార్గం చేసుకోవటం వంటిదని, ఈ మధ్య కాలంలో లంచావతారులు భాదితులను బెదిరించే ధోరణిలో ఎవరికైనా పిర్యాదు చేస్తారా చేసుకోండి మాకు ప్రభుత్వం జీతాలు ఇవ్వటం లేని ప్రభుత్వాలు మాపై చర్యలు ఎలా తీసుకుంటాయో మేము చూస్తాము అని బాహాటంగానే బరితెగించి మాట్లాడుతున్నారని,అవినీతి పై చర్యలు తీసుకోవటానికీ ప్రకటించిన టోల్ ఫ్రీ 14400 వంటి నెంబర్లు గోడకి తగిలించిన గడియారం వలే బాధితులను వెక్కిరిస్తున్నాయని ఆయన వాపోయారు. వివిధ ప్రభుత్వ శాఖలకు నిత్యం వెళుతున్న అర్జీదారులతోను, భాదితులతోను ఆ కార్యాలయంకు సంబందించిన స్టేషనరీ వరికరాలను కొనిపిస్తున్నారని, ప్రభుత్వాలు బడ్జెట్ కేటాయిస్తా లేదని, ప్రభుత్వ జీతాలు తీసుకుంటు లంచాల కోసం వేధించటం అన్యాయమని రోదిస్తున్న బాధితులకు ఎదురు సమాధానంగా నీవు ఓటు అమ్ముకుంటున్నావు, మేము అధికారాన్ని అమ్ముకుంటున్నాము మన ఇద్దరికీ పెద్ద తేడా లేదని బాహాటంగానే సమర్ధించు కుంటున్నారని, కొన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఫర్నిచర్, ఏసీ లు కూడా చట్ట వ్యతిరేక శక్తుల చేత కొనిపిస్తున్నారని, లంచం తీసుకోకుండా ఏ ఒక్క ప్రభుత్వ కార్యాలయం విధులు నిర్వహించటం లేదని, క్రింది స్థాయి అవినీతి పెట్రేగి పోవటానికి ఉన్నత అధికారుల అవినీతే ప్రధాన కారణం అని, వ్రేళ్ళ లో వున్న అవినీతి విషయాన్ని నిర్మూలించకుండా చెట్టు కాండం వైపు ద్రుష్టి సారించటం మంచి ఫలితం ఇవ్వదని, అవినీతి విష వలయం రోజు రోజుకు పెరిగి పోవటానికి ఓటుకు నోటు తీసుకోవటం కూడా ఒక కారణంగా భావించాలని, సామాజిక భాద్యతను విశ్మరిస్తు బిడ్డల భవిష్యత్ ను మరిచి ఓటును అమ్ముకోవటం అత్యంత ప్రమాదకరమైన ఉగ్రవాదంతో సమానమని,మెరుగైన రాజకీయ సంస్కరణలు, అవినీతి నిర్ములన, పేదరిక నిర్మూలన, సామాజిక భద్రత ఓటును అమ్ముకోని ఏ బలహీనతలకు తావు లేని ఓటరు తోనే సాధ్యం అని ఆర్పిసి అధ్యక్షులు మేడా శ్రీనివాస్ తెలిపారు. ఈ సమావేశంలో ఆర్పిసి సెక్యులర్స్ సర్వశ్రీ డివిఆర్ మూర్తి, సత్తి వెంకట రమణ, సిమ్మా దుర్గారావు , ఎండి హుస్సేన్ , వర్ధనపు శరత్ కుమార్ , సుంకర వెంకట భాస్కర రంగారావు, కారుమూరి శిరీష, కారుమూరి యుగంధర్, బసా సోనియా, గుడ్ల సాయి దుర్గా ప్రసాద్ , వట్టి శ్రీనివాసరావు, బత్తెన రమణ, వనుం శ్రీనివాసరావు, మండవల్లి సూరిబాబు,కంచెర్ల సత్యవతి , మద్దా ప్రశాంతి , మద్దా రాజు, ముంగండ వెంకటరావు, శీరపు పురందేశ్వరి , మాసా అప్పాయమ్మ , నాగూరి బాబీ తదితరులు పాల్గొనియున్నారు.

## పనిచేయని సాంకేతిక విప్లవం



పొన్నూరు ఫిబ్రవరి27( ప్రజాపాలన ప్రతినిధి) :నేరాలను అరికట్టేందుకు సాంకేతిక విప్లవాన్ని ప్రభుత్వాలు అభివృద్ధి చేశాయి. అందులో భాగంగా పొన్నూరు మున్సిపల్ పరిధిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి దశాబ్దం కావస్తుంది. తొలినాళ్ళ రెండేళ్ళ పనిచేసి తర్వాత కాలంలో సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేక అలంకారప్రాయంగా దర్శనమిస్తున్నాయి. దీంతో పట్టణంలో ద్విచక్ర వాహనాలు చోరీ, పలు దొంగతనాలు జరిగిన వాటిని కనిపెట్టి నేరస్తులను కట్టడి చేసేందుకు అధికారులకు తీవ్ర ఇబ్బంది కలుగుతుంది. ఈనెల లో ఐలాండ్ సెంటర్ కూడలిలో ఇద్దరు దొంగలు ద్విచక్ర వాహనంపై వచ్చి మహిళా మెడలో బంగారు గొలుసు దొంగిలించి పారిపోయారు. వ్యక్తులను కనిపెట్టేందుకు అర్బన్ పోలీసులు స్థానిక వ్యాపారుల షాపుల్లో సీసీ కెమెరాలు ఆశ్రయించాల్సి వచ్చింది. సంవత్సరాల నుంచి ఇదే తంతు నడుస్తున్న సమస్యను పరిష్కరించే దిశగా ఆ శాఖ అధికారులు పనిచేయకపోవడం. ఇప్పటికైనా ప్రభుత్వాధికారులు పట్టణంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నేర నియంత్రణను కొంతమేరకు కట్టడి చేయాలిసిన బాధ్యత ఎంతైనా ఉంది.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షెడ్యూల్డు కులాల సంక్షేమ సంఘానికి జరిగిన సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గం ఎన్నిక



ప్రజా పాలన దినపత్రిక తిరుపతి జిల్లా, తిరుపతిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షెడ్యూల్డు కులాల సంక్షేమ సంఘానికి జరిగిన సర్వసభ్య సమావేశంలో ప్రెసిడెంట్ గా శ్రీ యం. త్యాగరాజు గారు, ప్రధాన కార్యదర్శిగా శ్రీ కె. భూపాల్ గారు, ట్రెజరర్ గా డా.ఇ. గోపి గారు మరియు వర్కింగ్ ప్రెసిడెంట్గా శ్రీ అంబేద్కర్ స్టార్ కృష్ణ గార్లను ఏకగ్రీవంగా ఎన్నిక కోవడంజరిగింది. గత ప్రెసిడెంట్స్ శ్రీ పి. పరమశివన్ గారు మరియు శ్రీ పి. చెంగల్రాయులు గార్లు నూతనంగా ఎన్నిక కాబడిన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలుపుతూ సంఘం బాధ్యతలు అప్పగించారు. ఈ కార్యక్రమానికి ఎన్నికలు అధికారులుగా కె. నాగేశ్వరరావు, రామచంద్రయ్య మరియు మునిరత్నం గార్లు నూతన కార్యవర్గాన్ని ప్రకటించి కార్యాలయమును అప్పగించారు. ఈ కార్యక్రమములో తిరుపతిలో గల అన్ని గవర్నమెంటు డిపార్ట్మెంటు ఉద్యోగులు, అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు పాల్గొని వియజవంతంగా ఆమోదించారు. ఈ కార్యక్రమములో ముఖ్య సభ్యులుగా టిటిడి నుండి యం. ప్రసాద్ రావు, డిప్యూటి ఇ.ఓ. ఆనందరావు, ఎ.ఇ.ఓ. మణి, ఏపియస్ డిసియల్ నుండి జయరాం, ఎస్.వి.యు. నుండి యస్. సుబ్రమణ్యం, దార్ల రఘురాములు, పోస్టల్ నుండి రెడ్డెప్ప, మునిసిపల్ ఆఫీసు నుండి గాలి సుధాకర్, స్విమ్స్ నుండి రామ్మూర్తి, బ్యాంకు నుండి బాబు, టీచర్స్ డిపార్ట్ మెంటు నుండి వాసు, లైబ్రరీ నుండి మేకల ధనంజయులు, అంబేద్కర్ టివి నుండి ద్వారకా, చరణ్ మరియు శ్రీ చల్లప్ప మేస్త్రీ మెమోరియల్ అంబేద్కర్ భవన్ కమిటీ సభ్యులు పి.యస్. చిరంజీవి, పి. ఇంద్రముని, సమతా సైనిక్ దళ్ నుండి రెడ్డెప్ప, సుధాకర్, పవన్, గాలి రవి, మణి, రమేష్, రాజేష్ ,గజేంద్ర, దిలీప్, చెన్నకేశవులు, సురేష్ ,సుబ్రమణ్యం, రామ్మూర్తి, పి. గిరి, కాంగ్రెస్ నాయకులు పి. ప్రభాకర్, అడ్వకేట్ పి. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కార వేదిక స్పందన: డిటి వాసు



పొన్నూరు ఫిబ్రవరి27( ప్రజాపాలన ప్రతినిధి) :ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్పందన కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలని ఇన్చార్జి తాసిల్దార్ వాసు అన్నారు. సోమవారం తాసిల్దార్ కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో మాట్లాడారు. స్పందనలో ఆధార్ కార్డుల సమస్యలపై వాలంటీర్లు పాత్ర ను కట్టడి చేయాలని, గత ప్రభుత్వంలో ఆలూరు గ్రామంలో నివేశన స్థలాలు ఇచ్చి వాటికి దారి చూపలేదని మాజీ సర్పంచ్ ఫిర్యాదు, పొలానికి దారి ఇవ్వకుండా కట్టడి చేశారని ఒక ఫిర్యాదు మొత్తం మూడు అర్జీలు అందినట్లు ఇన్చార్జి తాసిల్దార్ వాసు తెలిపారు. అర్జీలను సత్వరమే పరిష్కరించేందుకు సంబంధిత శాఖ అధికారులకు పంప నున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో శేషమాంబ తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మిధున్ రెడ్డికి ఎమ్మెల్యే గ్రంధి ఘన స్వాగతం



భీమవరం, ఫిబ్రవరి 27 (ప్రజాపాలన ప్రతినిధి) :ఉండి మాజీ శాసనసభ్యులు, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి సర్రాజు సంతాప సభలో పాల్గొనేందుకు సోమవారం భీమవరం చేరుకున్న రాజంపేట ఎంపీ, వైసిపి జిల్లా రీజనల్ కోఆర్డినేటర్ పి.మిథున్ రెడ్డి ముందుగా శాసనసభ్యులు ఎమ్మెల్యే గ్రంధిశ్రీనివాస్ ఇంటికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ ఘన స్వాగతం పలికారు. ప్రస్తుతం నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను గ్రంధి శ్రీనివాస్ ఆయనకు వివరించారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించే విధంగా నరసింహపురం రైల్వేగేటు వద్ద, బైపాస్ రోడ్ రైల్వేగేటు వద్ద, ఉండి రైల్వేగేటు వద్ద అండర్ టన్నెల్లను నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీ మిథున్ రెడ్డికి, ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్ కు వినతిపత్రం అందించారు. పట్టణంలో సుమారు రెండులక్షల మంది జనాభా వరకు ఉన్నారని, భీమవరం జిల్లాకేంద్రం కావడం వలన జిల్లా నలు మూలల నుండి నిత్యం ప్రజలు తమ పనులు నిమిత్తం భీమవరం వస్తున్న నేపథ్యంలో ఈ మూడు అండర్ టన్నెళ్ళను నిర్మించినట్లయితే ట్రాఫిక్ సమస్యలు ఉండవని ఆయన ఎంపీల దృష్టికి తీసుకెళ్లారు. ఎంపీ మిథున్ రెడ్డి వెంట ఏలూరు పార్లమెంట్ సభ్యులు కోటగిరి శ్రీధర్, జక్కంపూడి గణేష్ లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో భీమవరం ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహారాజు, జడ్పిటిసి సభ్యులు కాండ్రేగుల నరసింహారావు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కామన నాగేశ్వరరావు, వన్ టౌన్ జెసీఏ కన్వీనర్ నల్లం రాంబాబు, బొక్కా గోపి, చెల్లంకి గిరి, మల్లుల శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

## గిరిజన వైద్యరత్న డాక్టర్ ప్రీతి నాయక్ ఆత్మహత్యకు కారకులైన నిందితుల్ని ఉరితీయాలి

### గిరిజన నవ సమాజ స్థాపకు అధ్యక్షులు పాలిత్య శివశంకర్ నాయక్ డిమాండ్




శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ముఖద్వారం వద్ద గిరిజన నవ సమాజ్ విభాగం నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా శివ శంకర్ నాయక్ మాట్లాడుతూ రాకింగ్ భూతానికి అమాయకమైన విద్యార్థి ఐదు రోజులుగా నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న డాక్టర్ ప్రీతి నాయక్ మరణించడం జరిగింది. ఏదైతే ఈ సంఘటన జరగడానికి మూల కారణమైన కాకతీయ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్,హెచ్ ఓ డి వారిని కఠినంగా శిక్షించాలని అదేవిధంగా నిందితుడు సైకో సైఫ్ ఒక్కడే కాదు అతనికి సహకరించిన ప్రతి ఒక్కరిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే హైకోర్టు సిట్టింగ్ జడ్జి నియమించి సమగ్ర విచారణ జరపాలని కోరారు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.
రెండు డిమాండ్లను తెలంగాణ ప్రభుత్వం ముందు ఉంచింది.

1. రాష్ట్ర ప్రభుత్వం ప్రీతి గారి కుటుంబానికి అండగా ఉండాలని వారి కుటుంబంలో ఒకరికి గ్రూప్ 1 స్థాయి ఉద్యోగం కల్పించాలని
2. వారి కుటుంబానికి రెండు కోట్ల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని గిరిజన నవ సమాజ్ వ్యవస్థాపక అధ్యక్షులు శివశంకర్ నాయక్ డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో గిరిజన నవ సమాజ్ విద్యార్థి నాయకులు చంద్రశేఖర్ నాయక్ వినోద్ నాయక్ సాయి కుమార్ నాయక్ సునీల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలు క్రమశిక్షణతో చదువుకొని ప్రయోజకులు కావాలి: ఒమ్మి రఘురామ్



జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి. :పిల్లలు క్రమశిక్షణ అలవరచుకొని శ్రద్ధగా చదువుకొని ప్రయోజకులు కావాలని ఒమ్మి రఘురామ్ అన్నారు. జగ్గంపేట అంబేద్కర్ నగర్ స్కూల్ లో ఈరోజు నాడు – నేడు పనులను పరిశీలించిన జగ్గంపేట జడ్పీటీసీ,వై యస్ ఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు రామచంద్రాపురం పార్టీ పరిశీలకులు ఒమ్మి రఘురామ్ పిల్లలతో ముచ్చటించారు. పిల్లల చదువు గురించి, గోరుముద్ద పథకం ద్వారా భోజనం నాణ్యత గురుంచి, ఇతర సదుపాయాలు, వసతుల గురించి పిల్లను ప్రశ్నించి విషయాలు తెలుకున్నారు. పిల్లలు చక్కగా చదువుకొని, తల్లిదండ్రులను, పెద్దలను, గురువులను గౌరవించాలని, బాగా చదువుకోవడం వలన మంచిగా స్థిరపడతామని, అందరికీ ఉపయోగపడగలమని అన్నారు. పిల్లలు పెద్ద వారయ్యాక ఏమి అవ్వాలనుకొంటున్నారని అడిగి సమాధానము రాబట్టి వారిని ప్రోత్సహించారు. పాఠశాల ఉపాధ్యాయులను నాడు – నేడు పనుల గురించి పిల్లల చదువు ఇతర వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. స్కూల్ ప్రహారీ గోడ నిర్మించి రక్షణ కల్పించాలని, మొక్కలు నాటాలని సూచించారు. అదనపు నిధులు అవసరమైతే సహకరిస్తామని తెలియజేసారు. ఈ పర్యటనలో ఎంపీటీసీ గొల్లపల్లి శ్రీను, ఎంపీటీసీ ఆకుల శ్రీధర్ నీలపల్లి అప్పారావు అంబేద్కర్ వాది,కిలపర్తి వీరబాబు, పచ్చిపులుసు వీరబాబు, వీది శ్రీను,రవి , మక్కు హర్ష, మువ్వల ప్రసాద్ తదితరులు

## వైసీపీ ప్రభుత్వంలో దివ్యాంగులకు జరుగుతున్న అన్యాయాలపై ధర్నా



బాపట్ల జిల్లా ప్రజా పాలన ఫిబ్రవరి 27బాపట్ల చిల్ రోడ్డు సెంటర్ వద్ద తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ విభిన్న ప్రతిభావంతుల విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన దివ్యంగుల మహాధర్నా కార్యక్రమంలో పార్టీ దివ్యంగుల రాష్ట్ర అధ్యక్షులు లిగోనుగుంట్ల కోటేశ్వరరావులి పాల్గొని ఈ వైసీపీ ప్రభుత్వం లో దివ్యంగులకు జరుగుతున్న అన్యాయాలను, వారికి సంక్షేమ పథకాలు నిలిపివేయడం పట్ల ప్రభుత్వాన్ని ప్రశ్నించి తక్షణమే వారికి రావాల్సిన పెన్షన్లు, సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం అనంతరం గోనుగుంట్ల కోటేశ్వరరావు గారి ఆధ్వర్యంలో బాపట్ల జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి ప్రధాన కార్యదర్శి వేమావరపు విజయ్ కుమార్ జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగినది. అనంతరం 300 మందికి దివ్యాంగులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పల్లం సరోజినీ పల్లం జీవన్ కుమార్ ఝాన్సీ తదితరులు ఈకార్యక్రమంలో పాల్గొనడం జరిగినది

## శ్రీకాళహస్తి బీజేపీ నుండి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో వలసల జోరు



శ్రీకాలహాస్తి ప్రజాపాలన ప్రతినిధి :శ్రీకాళహస్తి పట్టణం 14వ వార్డుకు చెందిన బిజెపి యువత ఈరోజు పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో %మీాూ% బియ్యపు మధుసూదన్ రెడ్డి గారి సమక్షంలో వైకాపా తీర్థం పుచ్చుకున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేరిన వారిలో శ్యామ్ ప్రసాద్,సుమన్, నాగార్జున,నితీష్ ప్రసాద్,హరి, కాంత,కేశవ,సదా తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం బోర్డు మెంబర్ చింతామణి పాండు, సర్పంచ్ ముద్దుమూడి రవి మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు దుస్తులను అందజేసిన ప్రభుత్వ విప్ ప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట ఫిబ్రవరి 27 ప్రజా పాలన ప్రతినిధి: పట్ట ణంలోని స్థానిక ఎస్ జి ఎస్ కళాశాల గ్రౌండ్ లో కీర్తిశే షులు సామినేని వెంకట మల్లికార్జున ప్రసాద్ మెమోరి యల్ రాష్ట్ర స్థాయి మహిళ ఆహ్వాన కబడ్డీ పోటీల లో భాగంగా ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను ఆ ధ్వర్యంలో 13 జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారుల కు, కోచ్ లకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్ ఉదయ భా ను క్రీడా దుస్తులను అందజేశారు.

# ఇదే చిట్టచివరి అవకాశం



అక్షయ్ కుమార్ హీరోగా నటించిన సెల్ఫీ సినిమా ఘోరంగా దెబ్బతింది. మొదటి రోజే ఈ సినిమాకు డిజాస్టర్ టాక్ వచ్చేసింది. ఎంతలా అంటే, మార్నింగ్ షో టాక్ తో సెకెండ్ షోకు థియేటర్లు ఖాళీ అయ్యాయి. అడ్వాన్స్ గా టికెట్లు బుక్ చేసుకున్న ఆడియన్స్ కూడా రద్దు చేసుకున్నారు. అక్షయ్ కుమార్ స్టార్ డమ్ కు ఘోర అవమానంగా నిలిచింది ఈ సినిమా. మొదటి రోజు సెల్ఫీ సినిమాకు ఘోరంగా 2 కోట్ల 55 లక్షల రూపాయల నెట్ (ఇండియా వైడ్) మాత్రమే వచ్చింది. ఇక రెండో రోజైన శనివారం ఈ సినిమాకు 3 కోట్ల 80 లక్షల రూపాయల నెట్ వచ్చింది. అలా 2 రోజుల్లో ఈ సినిమా 6 కోట్ల 35 లక్షల రూపాయల బిజినెస్ మాత్రమే చేసింది. వంద కోట్ల హీరోగా పేరుతెచ్చుకున్న అక్షయ్ కుమార్ తాజా చిత్రం ఇలా దయనీయ స్థితికి చేరుకుంది. ఇక ఈ సినిమాకు మిగిలిన ఒకే ఒక్క అవకాశం ఈరోజు మాత్రమే. ఈరోజు వచ్చే వసూళ్లే ఈ సినిమాకు చివరి కలెక్షన్లుగా ట్రేడ్ చెబుతోంది. నార్త్ బెల్ట్ లో సోమవారం నుంచి ఈ సినిమా దాదాపు సగం థియేటర్ల నుంచి తప్పుకునే అవకాశం ఉందంటున్నారు. మరోవైపు సెల్ఫీ సినిమా దారుణ పరాజయానికి పూర్తిబాధ్యత వహించాడు అక్షయ్ కుమార్. ఇది తనకు కొత్త అనుభవం కాదని, ఇంతకుముందు కూడా తన కెరీర్‌లో ఇలాంటి దశలు ఉన్నాయని స్పష్టం చేసిన ఈ స్టార్ హీరో.. తనను తాను మార్చుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నాడు.

## నైజాంలో సాలిడ్ ధరకి మాస్ కా దాస్ "ధమ్కీ".?




మన టాలీవుడ్ యూత్ లో మంచి క్రేజ్ ఉన్నటువంటి టాలెంటెడ్ హీరోస్ లో మాస్ కా దాస్ విశ్వక్ సేన్ కూడా ఒకడు. మరి హీరోగానే కాకుండా విశ్వక్ రచయితగా దర్శకునిగా గా కూడా తన సినిమాలు చేసిన సంగతి తెలిసిందే. మరి అలా తాను చేస్తున్న లేటెస్ట్ పాన్ ఇండియా సినిమానే "దాస్ కా ధమ్కీ". తాను హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో తన హిట్ పెయిర్ నివేత పెత్తురాజ్ జంటగా నటిస్తుంది. మరి ఆల్రెడీ ఈ సినిమా నుంచి సాంగ్స్ పెద్ద హిట్ కాగా రిలీజ్ కూడా ఈపాటికే అవ్వాల్సింది. కానీ పెండింగ్ పనులు మూలాన రిలీజ్ ని మేకర్స్ వాయిదా వేశారు. ఇక పాన్ ఇండియా లెవెల్లో ప్లాన్ చేస్తున్న ఈ సినిమాకి అయితే డిమాండ్ విశ్వక్ గత చిత్రాలతో పోలిస్తే బాగానే ఉన్నట్టుగా తెలుస్తుంది. ఈ సినిమాకి లేటెస్ట్ గా నైజాం లో 4 కోట్ల మేర డీల్ ని పూర్తి చేసుకున్నట్టుగా తెలుస్తుంది. దీనితో ఈ సినిమా విషయంలో మంచి అంచనాలే ఇంకా ఉన్నాయని చెప్పుకోవాలి. ఇక ఈ సినిమాకి రామ్ మిర్యాల సంగీతం అందిస్తుండగా వణ్మయి క్రియేషన్స్ మరియు విశ్వక్ సేన్ సినిమాస్ సంయుక్తంగా నిర్మాణం వహిస్తున్నారు.

## ఓటిటిలో "మైఖేల్" కి మాసివ్ రెస్పాన్స్.!




యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో సందీప్ కిషన్ హీరోగా దివ్యాన్షా కౌశిక్ హీరోయిన్ గా దర్శకుడు రంజిత్ జేయకొడి తెరకెక్కించిన లేటెస్ట్ చిత్రం "మైఖేల్" కోసం తెలిసిందే. సందీప్ నుంచి ఎన్నో అంచనాలు మధ్య వచ్చిన పాన్ ఇండియా సినిమా ఇది. అయితే ఈ చిత్రం అనుకున్న రేంజ్ లో అయితే థియేటర్ల లో రాణించలేదు. దీనితో ఈ సినిమా త్వరగానే ఓటిటి లో వచ్చేసింది. ఇక మన తెలుగు స్ట్రీమింగ్ ప్లాట్ ఫామ్ ఆహా లో రిలీజ్ అయ్యిన ఈ సినిమా అయితే అందులో ఇప్పుడు మాసివ్ రెస్పాన్స్ ని దక్కించుకుంటుంది. ఈ ఈ ఫిబ్రవరి 24న స్ట్రీమింగ్ కి వచ్చిన ఈ సినిమా అయితే ఇప్పుడు 100 మిలియన్ స్ట్రీమింగ్ మినిట్స్ నమోదు చేసి ఓటిటి లో సత్తా చాటుతుంది. ఇక ఈ సినిమాలో మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి గౌతమ్ మీనన్ లు కీలక పాత్రల్లో నటించగా వరుణ్ సందేశ్ విలన్ గా నటించాడు.

## బాలయ్య 108లో తన హిట్ ట్రాక్ రీమిక్స్.?




ప్రస్తుతం నందమూరి నటసింహం నందమూరి బాలకృష్ణ హీరోగా నటించిన భారీ హిట్ "వీరసింహా రెడ్డి" సక్సెస్ తర్వాత బాలయ్య తన కెరీర్ లో 108వ సినిమాని అయితే దర్శకుడు అనీల్ రావిపూడి తో చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే ప్రస్తుతం బాలయ్య స్వల్ప విరామం లో ఈ సినిమా నుంచి ఉండగా మరో పక్క అయితే ఓటిటి లో వచ్చిన తన సినిమా అదరగొడుతుంది. ఇక ఇదిలా ఉండగా ఇప్పుడు బాలయ్య 108 కి సంబంధించి ఓ ఇంట్రెస్టింగ్ బజ్ అయితే వినిపిస్తుంది. ఈ చిత్రంలో థమన్ బాలయ్య కోసం బాలయ్య కెరీర్ లో ఉన్న సెన్సేషనల్ చార్ట్ బస్టర్ ట్రాక్ "అందాల ఆడబొమ్మ" ని మళ్ళీ రీమిక్స్ చేయనున్నారని తెలుస్తుంది. దీనితో టాక్ ఇప్పుడు ఆసక్తిగా మారింది. మరి దీనిపై అధికారిక క్లారిటీ కూడా ఇంకా రావాల్సి ఉంది. మరి ఈ సినిమాలో కాజల్ అయితే హీరోయిన్ గా కనిపించనుండగా షైన్ స్క్రీన్ సినిమాస్ వారు నిర్మాణం వహిస్తున్న సంగతి తెలిసిందే.

## "విరూపాక్ష" కోసం "వీరమల్లు".!





ప్రస్తుతం మెగా హీరోలు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మరియు సుప్రీం హీరో సాయి ధరమ్ తేజ్ లు కలయికలో ఓ కొత్త సినిమా రీసెంట్ గానే స్టార్ట్ అయ్యిన సంగతి తెలిసిందే. మరి ఈ సినిమా తో పాటుగా ఇద్దరు హీరోలు తమ పాన్ ఇండియా సినిమాలు హరిహర వీరమల్లు మరియు విరూపాక్ష చిత్రాలతో బిజీగా ఉన్నారు. అయితే ఈ భారీ సినిమాల్లో ఈ ఏప్రిల్ లో సాయి తేజ్ నటించిన "విరూపాక్ష" రిలీజ్ కి దగ్గర పడుతుండగా మేకర్స్ అయితే సాలిడ్ ప్లానింగ్స్ చేస్తున్నారు. అందులో భాగంగా అయితే సినిమా టీజర్ ని పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తో రిలీజ్ చేయిస్తున్నట్టుగా తెలుస్తుంది. ఇంకా మేకర్స్ దీనిపై అధికారిక అనౌన్సమెంట్ ఇవ్వలేదు కానీ ఈ క్రేజీ బజ్ అయితే వైరల్ గా మారింది. ఇక ఈ టీజర్ అయితే ఈ మార్చ్ 1 న రానుంది. అలాగే ఈ సినిమాకి కాంతారా ఫేమ్ అజనీష్ లోకనాథ్ సంగీతం అందిస్తుండగా శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర వారు నిర్మాణం వహించారు. అలాగే సంయుక్త మీనన్ హీరోయిన్ గా నటించింది.

## అన్ని అవార్డులు చరణ్ కే..వెంకీ మామ కామెంట్స్.!



ప్రస్తుతం మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ పేరు ప్రస్తుతం గ్లోబల్ వైడ్ గా ఓ రేంజ్ లో వినిపిస్తున్న సంగతి తెలిసిందే. మరి యూఎస్ లో రీసెంట్ గానే హాలీవుడ్ క్రిటిక్స్ అవార్డ్స్ లో తన భారీ సినిమా ఆర్ఆర్ఆర్ కి పలు విభాగాల్లో అవార్డులు రాగా తనకి కూడా స్పాట్ లైట్ అవార్డ్ వచ్చింది. ఇలా అనేక అంశాల్లో చరణ్ పేరు మారు మోగుతూ టాలీవుడ్ సహా ఇండియన్ ఆడియెన్స్ కి గర్వకారణం గా నిలిచింది. మరి ఈ సినిమా ఫంక్షన్లలో పాల్గొనసుండగా చరణ్ అయితే అక్కడ ప్రైవేట్ వెడ్డింగ్ పార్టీ కి చరణ్ మరియు మన టాలీవుడ్ అందరి ఫేవరెట్ వెంకీ మామ లు కూడా పాల్గొనగా వెంకీ మామ ఈ వేడుకల్లో చరణ్ కి కంగ్రాట్స్ తెలుపుతూ అందరిని గర్వించేలా చేశావని అలాగే అన్ని అవార్డు లు నీకే అంటూ తన మార్క్ కామెంట్స్ చేశారు. దీనితో ఈ కామెంట్స్ మంచి వైరల్ గా మారాయి. దీనితో చరణ్ వెంకీ మామ కి ధన్యవాదాలు తెలపడంతో ఈ ఈవెంట్ లో మంచి ఫన్ వాతావరణం కూడా నెలకొంది.



## బాబు ల్యాండ్ అయ్యేది ఈరోజే.!

మన టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్ లో భారీ బడ్జెట్ తో ఓ సినిమా ప్లాన్ చేస్తున్న సంగతి తెలిసిందే. మరి ఈ కాంబినేసన్ లో జస్ట్ అనౌన్సమెంట్ తోనే అంచనాలు పీక్స్ లోకి వెళ్లాయి. పైగా ఇది హ్యాట్రిక్ ప్రాజెక్ట్ కూడా కావడంతో ముందు ఉన్న వీరి హిట్ ట్రాక్ కి కూడా సంబంధమే లేకుండా అన్ని అంచనాలు ఈ సినిమాపై ఉన్నాయి. మరి ఈ సినిమాని మహేష్ కెరీర్ లోనే ఓ బిగ్గెస్ట్ యాక్షన్ డ్రామాగా త్రివిక్రమ్ ప్లాన్ చేస్తుండగా ఈ సినిమా షూటింగ్ కూడా మహేష్ శరవేగంగా కంప్లీట్ చేస్తున్నారు. మరి ఇపుడు ఈ సినిమా కొత్త షెడ్యూల్ కోసం ఫైనల్ గా బాబు అయితే ఈరోజు ల్యాండ్ అవ్వనున్నారు. హైదరాబాద్ లో వేసిన లేటెస్ట్ భారీ సెట్టింగ్ లో అయితే ఈరోజు షూటింగ్ స్టార్ట్ కానుండగా మహేష్ ఈ షూట్ లో పాల్గొననున్నారు. అలాగే ఫీమేల్ లీడ్ పూజా మరియు శ్రీ లీల కూడా ఈ షెడ్యూల్ లో ఉంటారని తెలుస్తుంది. మొత్తానికి అయితే ఈ అవైటెడ్ సినిమాని ఈ ఆగష్టు లోనే రిలీజ్ చేయానికి మేకర్స్ సన్నాహాలు చేస్తుండగా ఫ్యాన్స్ కూడా చాలా ఎగ్జైటెడ్ గా ఉన్నారు.

## ఫైనల్ గా ఓటిటి లో వచ్చేసిన "వాల్తేరు వీరయ్య" బ్లాస్ట్.!




టాలీవుడ్ లెజెండరీ హీరో మెగాస్టార్ చిరంజీవి కథానాయకునిగా మాస్ మహారాజ రవితేజ మరో కీలక పాత్రలో నటించిన సాలిడ్ మాస్ మల్టీ స్టారర్ చిత్రం "వాల్తేరు వీరయ్య". దర్శకుడు కొల్లి బాబీ తెరకెక్కించిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా రిలీజ్ అయ్యి టాలీవుడ్ లో మొదటి బ్లాస్టింగ్ హిట్ గా నిలిచింది. మరి మెగాస్టార్ కెరీర్ లోనే బిగ్గెస్ట్ హిట్స్ అండ్ అధిక లాభాలు ఇచ్చిన సినిమాగా ఇది నిలవగా 50 రోజుల దిశగా ఈ చిత్రం దూసుకెళ్తుంది. ఇక ఈ గ్యాప్ లో అయితే ఓటిటి రిలీజ్ డేట్ ని కూడా మేకర్స్ ఫిక్స్ చేశారు. అలా ఫైనల్ గా అయితే ఈ అవైటెడ్ చిత్రం దిగ్గజ ఓటిటి స్ట్రీమింగ్ యాప్ నెట్ ఫ్లిక్స్ లో అందుబాటులోకి వచ్చేసింది. రీసెంట్ గా పలు సినిమాలు ఆల్రెడీ స్ట్రీమింగ్ కి రాగా ఈ మాస్ హిట్ కోసం కూడా చాలా మంది ఆసక్తిగా ఎదురు చూస్తూ వచ్చారు. మరి ఫైనల్ గా అయితే ఈరోజు నుంచి ఈ చిత్రం అదిరే ట్రీట్ ని ఇవ్వనుంది. ఇక ఓటిటి లో వీరయ్య వీరంగం ఎలా ఉంటుందో చూడాల్సిందే. మరి ఈ సినిమాకి దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందించగా శృతి హాసన్ మరియు క్యాథెరిన్ లు హీరోయిన్స్ గా నటించారు. అలాగే మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణం వహించారు.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేద్కర్

BUSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేద్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com